సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

సోమవారం ● 19 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 203 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

శునక రాజసం



వైజాగ్ కెనైన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఆళ్వార్‌దాస్ మైదానంలో నిర్వహించిన డాగ్ షోలో అలరించిన శునకాలు.



తాబేళ్ళ.. మృత్యుహేల!

- విశాఖ బీచ్‌కు కొట్టుకువస్తున్న ఆలివ్ తాబేళ్లు
- కాలుష్యమే ప్రధాన కారణం
- ప్రతిఏటా పెరుగుతున్న మరణాలు
- 'ఆలివ్'ల రక్షణ ఓ పర్యావరణ అవసరం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అరుదైన ఆలివ్ రిడ్లే జాతికి చెందిన సముద్రపు తాబేళ్ళకి విశాఖ తీరంలో రక్షణ లేకుండా పోతోంది. ఇటీవల కాలంలో పెద్ద సంఖ్యలో ఆలివ్ రిడ్లే తాబేళ్ళు విశాఖ తీరంలో మృత్యువాత పడుతున్నట్టు తెలుస్తోంది. ఈ తాబేళ్ళ జాతిని రక్షంచేందుకు ఇప్పటికే ప్రభుత్వం వీటిని క్షీణించిపోతున్న జాతికి చెందినవిగా ప్రకటించి, వీటిని వేటాడ్డం నిషేధించింది. అయినా వివిధ కారణాల వల్ల చనిపోతున్న తాబేళ్ళ సంఖ్య పెరుగుతోంది. ఈ సంవత్సరం ఇప్పటివరకు 30 కి పైగా తాబేళ్ళ మృత దేహాలు తీరానికి కొట్టుకు వచ్చినట్టు తేలింది. తాబేళ్ళు జతకట్టి గుడ్లు పెట్టడానికి విశాఖ తీరం అనువైన ప్రాంతం కావడంతో అవి వేల కిలోమీటర్లు ప్రయాణించి మరీ ఇక్కడికి వస్తూంటాయి. ప్రతి సంవత్సరం సుమారు 300 ఆలివ్ తాబేళ్ళు విశాఖ తీరానికి ఈ విధంగా వస్తాయని ఓ అంచనా. తీరా ఇక్కడికి వచ్చాక వివిధ కారణాలతో అవి మరణిస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో తాబేళ్ళ మరణాల సంఖ్య ఎక్కువగా ఉంటోంది.

సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు.. ఫలితం శూన్యం:

ఆలివ్ రిడ్లే తాబేళ్ళ సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. అయినా ఫలితం అంతంత మాత్రంగా ఉంటోంది. వీటి సంరక్షణ కోసం తీరంలో ఇప్పటికే ఐదు హేచరీస్‌ను ఏర్పాటు చేశారు. తాబేలు గుడ్లను ఇక్కడ భద్రపరుస్తారు. అదేవిధంగా చేపలవేట కోసం సముద్రంలోకి విసిరిన వలల్లో ఇవి పడినా అందులో బంధింపబడకుండా, విడుదలయ్యే ఏర్పాటుతో 'టర్టిల్ ఎక్స్ క్లూడర్ డివైస్' అనే ఓ ప్రత్యేక పరికరాన్ని రూపొందించి వాటిని విధిగా ఉపయోగించాలని మత్స్య కారులకు అందజేశారు. మత్స్యకారులు కూడా తమవంతుగా వలలో తాబేళ్ళు పడినపుడు వాటిని మరల సముద్రంలోనికి విడుదల చేస్తున్నారని, అయితే ఇది జరిగేటప్పుడు కొన్ని సందర్భాల్లో వాటికి దెబ్బలు తగిలి మరణిస్తున్నాయని చెబు తున్నారు. ఇన్ని చర్యలు తీసుకుంటున్నా వీటి మరణాలు తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోందని పర్యావరణవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలుష్యం ముఖ్య కారణం:

వీటన్నిటికీ మించిన మరో సమస్య కాలుష్యం. తీర ప్రాంతంలో నెలకొల్పిని వివిధ పరిశ్రమల నుంచి ప్రమాదకర రసాయనాలు వ్యర్థాలుగా విడుదల అవుతున్నాయి. ముఖ్యంగా ఫార్మా పరిశ్రమల నుంచి విడుదలైన వ్యర్థాలు అత్యంత ప్రమాకరంగా ఉంటాయి. వీటిని నేరుగా సముద్ర జలాల్లో కలపడం వల్ల నీరు కలుషితమై, సముద్ర జీవులు మరణిస్తున్నాయని పలు అధ్యయనాల్లో తేలింది. వాస్తవానికి రసాయన వ్యర్థాలను నేరుగా సముద్రంలో కలపకూడదని నిబంధన ఉంది. వ్యర్థాలను శుద్ధి చేసే ప్లాంట్లను నెలకొల్పి, వాటి ద్వారా రసాయన వ్యర్థాలను మిగతా 2లో ▶

మూడు లక్షల కోట్ల పెట్టుబడులొస్తాయి

మంత్రి యనుమల రామకృష్ణుడు



విశాఖసిటీ, న్యూస్ లీడర్ : విశాఖలో ఈనెల 24 తేదీనుంచి మూడురోజులపాటు జరగబోవు అంతర్జాతీయ పెట్టుబడుల బాగస్వామ్య సదస్సులో మూడులక్షల కోట్లు పెట్టుబడులు రానున్నట్లు రాష్ట్ర ఆర్ధికశాఖా మంత్రి యనమల రామ కృష్ణుడు తెలిపారు. ఆదివారం జల్లా కలెక్టర్ కార్యాలయంలో సీఐఐ సదస్సు ఏర్పాట్లుకు సంబందించి అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా జరగబోవు 3వ సిఐఐ సదస్సులో 300 ఒప్పందాల ద్వారా 3లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నామన్నారు. గతంలో మిగతా 2లో ▶

రెవెన్యూ లోటు భర్తీకి రూ.4వేల కోట్లు ...

- రైల్వేజోన్‌కు కేంద్రం అనుకూలం
- ఏపీ బీజేపీ అధ్యక్షుడు హరిబాబు



విజయవాడ : కేంద్రబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిం దన్న విమర్శలకు గట్టి సమాధానం చెపుతామని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు అన్నారు. విభజన హామీలపై ప్రజల ఆందోళన, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో మిగతా 2లో ▶

ఇరాన్‌లో కుప్పకూలిన విమానం

66 మంది ప్రయాణికులు మృతి?




వార్త 2 లో..

తాజ్ మహల్‌లో కెనడా ప్రధాని కుటుంబం



ఆగ్రా : వారం రోజుల పర్య టన నిమిత్తం భారత్‌కు వచ్చిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో.. ఆదివారం తాజ్ మహ ల్‌ను సందర్శించారు. ఉదయం 9 గంటలకు దిల్లీ నుంచి ఆగ్రా చేరుకున్న మిగతా 2లో ▶

అలక్‌చంద్ రామకృష్ణ కన్నుమూత



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రముఖ సంఘ సేవకులు, సినీ, టీవీ నటులు అలక్ చంద్ రామకృష్ణ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శనివారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. రామకృష్ణ చివరి శ్వాస విడిచే వరకు కళామ్మ తల్లికి సేవ చేయాలనే తపనతోనే ఉండేవారు. నటన అంటే ఆయనకు ప్రాణం. ఆ ఇష్టంతోనే తొలినాళ్లలో సినిమాల్లో మిగతా 2లో ▶

త్రిపురలో ప్రశాంతంగా పోలింగ్



న్యూఢిల్లీ : త్రిపుర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైపోయింది. ఉదయం 7గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా.. ప్రజలు పెద్ద ఎత్తున్న పోలింగ్ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. మొత్తం 60 స్థానాలు ఉండగా.. నేడు 59 స్థానాలకు మాత్రమే ఉన్నిక జరగనుంది. మిగిలిన ఒక స్థానానికి తర్వాత ఎన్నిక నిర్వహించనున్నారు. చారిలాం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి చనిపోయిన కారణంగా మార్చి 12న పోలింగ్ నిర్వహిస్తారు. ఇక ఇంత కాలం సీపీఎం ఇలాకాగా ఉన్న రాష్ట్రంలో బీజేపీ గట్టి పట్టుసా ధించాలని చూస్తోంది. మొత్తం 3214 పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేయగా.. 307 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సీపీఎం 57 స్థానాలకు పోటీ చేస్తుండగా ఇతర వామపక్ష పార్టీలైన ఆర్ఎస్పీ, ఫార్వర్డ్‌బ్లాక్, సీపీఐలు ఒక్కోస్థానం నుంచి పోటీలో నిలిచాయి. బీజేపీ మొత్తం 51 స్థానాల్లో పోటీ చేస్తుండగా దాని భాగస్వామ్య మిగతా 2లో ▶

జగమేమాయ!



అతి తెలివితేటలంటే ఇవే... చిన్న చితక పనులు చేసి అసలు హామీలకు నామం పెట్టారు..!

హెలికాప్టర్ కూలి 13 మంది మృతి



మెక్సికో : మెక్సికో అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి ఆల్ఫోన్సో నావార్రెట్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కూలి నేలపై ఉన్న 13 మంది మరణించారు. హెలి కాప్టర్‌లో ఉన్న వారు గాయాలతో బయటపడ్డారు. ఓక్సాకా రాష్ట్ర గవర్నర్ అలెజాండ్రో మురాత్‌తో కలిసి మంత్రి భూకంప బాధిత ప్రాంతాలను పరిశీలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మెక్సికో మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | సోమవారం 19-2-2018

కొనసాగుతున్న పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

పక్షమైన ఐపీఎఫ్టీ తొమ్మిది స్థానాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నది. ఒంటరిగా వెళ్తున్న కాంగ్రెస్ మొత్తం 59 స్థానాలకు పోటీచేస్తుండగా.. గోమతి జిల్లాలోని కాక్రాబన్ అసెంబ్లీ స్థానంలో అభ్యర్థిని నిలుపలేదు. మార్చి 15వ తేదీన ఎన్నికల సంఘం ఫలితాలను ప్రకటించనుంది.

తాజ్ మహల్‌లో కెనడా ప్రధాని కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

ట్రూడో కుటుంబ సమేతంగా తాజ్‌మహల్‌ను వీక్షించారు. ట్రూడో ఈనెల 25 వరకు దేశంలో పర్యటిస్తారు. ఈనెల 23న ప్రధాని మోదీతో సమావేశమవుతారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఉన్న వాణిజ్య, రక్షణ, పెట్టుబడులు, వాతావరణం వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. ఈ పర్యటనలో సివిల్ న్యూక్లియర్ రంగానికి సంబంధించి ఒప్పందాలు బలపడనున్నాయని సమాచారం. ట్రూడోతో పాటు కెనడా విదేశాంగ మంత్రి క్రిస్టియా ఫ్రీలాండ్, సైన్స్, ఆర్థిక శాఖ మంత్రి నవదీప్ బైన్స్, రక్షణ శాఖ మంత్రి హర్జిత్ సింగ్ సజ్జన్, క్రీడా శాఖ మంత్రి క్రిస్టీ డంకన్, నిర్వాణ రంగ శాఖ మంత్రి అమర్జీత్ సోహి తదితరులు భారత్ పర్యటనకు వచ్చారు. కెనడాలో ప్రవాస భారతీయులు సుమారు 1.4మిలియన్ల మంది ఉంటారని అంచనా.

తాబేళ్ళ. మృత్యుహేల

(మొదటి పేజీ తరువాయి)

కొంతమేరకు శుద్ధి చేసి పిదప సముద్రంలోకి విడుదల చేయాలి. కాని ఇవన్నీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి కాని వాస్తవంగా ఇవేమీ జరగడంలేదు. దీంతో ప్రమాదకర విష రసాయనాలనేరుగా సముద్రజలాల్లో కలిసి జలచరాల పాలిట మృత్యుపాశా పరిణమిస్తున్నాయి. తాబేళ్లతో పాటు వందల సంఖ్యలో జలచరాలు కాలుష్యం కారణంగా మృత్యువాతపడుతున్నాయని అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి.

ఆలివ్ జాతిని రక్షించుకోవాలి:
క్షీణిస్తున్న జాతుల జాబితాలో ఉన్న ఆలివ్ రిడ్లే తాబేళ్లను రక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడ్డం, ప్రకృతి సమతౌల్యతకు వీటి అవసరం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రభుత్వం వీటి ఉనికిని కాపాడ్డానికి సరైన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. కాలుష్యం ప్రధాన కారణం అవుతుండటంతో ప్రభుత్వ సముద్ర జలాలను, జలచరాలను కాలుష్యం నుంచి కాపాడ్డానికి కఠినమైన చర్యలు తీసుకోవలసి ఉంది. తీరంలో ఉన్న రసాయన కర్మాగారాల నుంచి వచ్చే ప్రమాదకర వ్యర్థాలను శుద్ధి చేసిన తరువాతే సముద్రంలోని విడుదల చేసే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అలక్‌చంద్ రామకృష్ణ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

నటించడానికి మద్రాసు వెళ్లారు. అక్కడ తమిళ సూపర్‌స్టార్ రజనీ కాంత్, రామకృష్ణ ఒకే గదిలో ఉండేవారు. నటనలో తర్ఫీదు పొందిన తరువాత రజనీకాంత్ తిరుగులేని నటుడు అయ్యారు. అయితే రామకృష్ణ కుటుంబంలో పెద్దవాడు అవ్వడంతో బాధ్యతలు పెరిగాయి. ఆయనది సహజంగా వ్యాపార కుటుంబం కావడంతో మద్రాసు నుంచి తిరుగుముఖం పట్టి అనకాపల్లిలో స్థిరపడ్డారు. రామకృష్ణకు సినిమాలతో పాటు రాజకీయం అన్నా విపరీతమైన మక్కువ. దీంతో అనకాపల్లి నుంచి ఉడా డైరెక్టర్‌గా ఎంపికై సేవ చేశారు. ఎన్టీఆర్ నుంచి పిలుపునందుకొని, మున్సిపల్ చైర్మన్‌గా పేరు ఖరారైంది. కాని సామాజిక వర్గాల నేపథ్యంలో చివరి క్షణంలో ఆయనకు ఆ పదవి దక్కలేదు. అనంతరం ఆయన విజయనగరానికి మకాం మార్చి, అక్కడ స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. అనకాపల్లి, విజయనగరం లోక్ అదాలత్ బెంచ్ సభ్యునిగా కొన్నాళ్లు సేవలందించారు. గురుద్వారలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బృందావన పార్కును అభివృద్ధి చేశారు. అంతేగాక తనకు ఎంతో ఇష్టమైన నటనలో కూడా తన ప్రతిభను కనబర్చారు. చాలా సినిమాల్లో కూడా నటించారు. ఏప్రిల్ 1 విడుదల చిత్రంలో ఆయన కనబర్చిన నటనకు మంచి గుర్తింపు వచ్చింది. చివరిసారిగా ఈటీవీ రూపొందించిన భగవద్గీత సీరియల్‌లో నటించారు. సినీ దర్శకులు వంశీతో సన్నిహిత సంబంధాలున్నాయి. రామకృష్ణ మృతి పట్ల శాసనమండలి మాజీ ప్రతిపక్ష నేత దాడి వీరభద్రరావు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, ఎమ్మెల్యే పీలా గోవింద, ఎమ్మెల్సీ కొణతాల వీరభద్ర స్వామి, మున్సిపల్ చైర్మన్ ప్రసాదు రామకృష్ణ, తదితరులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రెవెన్యూ లోటు భర్తీకి రూ.4వేల కోట్లు ...

(మొదటి పేజీ తరువాయి)

విజయవాడ హోటల్ ఐలాపురంలో బీజేపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఏపీ విభజన చట్టంలోని అన్ని హామీ లను అమలు చేసేదా నన్ను, దుగరాజపట్నం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, రైల్వేజోన్ వంటి కొన్ని మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రైల్వేజోన్ ఏర్పాటు సాధ్యం కాదని తెలిసినా, ఇచ్చిన హామీ మేరకు ఇతర రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతాం దని త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మెట్రో రైలు విష యంలోను సానుకూలంగా ఉందని హరిబాబు అన్నారు. రెవెన్యూలోటు భర్తీకోసం ఇప్పటి వరకూ కేంద్రం రూ.4వేల కోట్లు ఇచ్చిందని, దీనిపై మరింత స్పష్టత రాగానే భర్తీ చేస్తామని తెలిపారు. లక్ష కోట్ల విలువైన రహదారుల ప్రాజెక్టులు ఒక్క ఏపీకే ఇచ్చామని, మూడు నాలుగేళ్లలో పూర్తవుతాయని వెల్లడించారు. కేంద్రం ఇచ్చిన వాటిని హక్కు అంటున్నారని, ఇవ్వనివి మోదీ పాపం అంటున్నారని విమర్శించారు. ఇప్పటి వరకూ నాలుగు లక్షల గృహాలు మంజూరు చేశామని, విభజన చట్టంలో పేర్కొన్నట్లు అవసరమైన పరిపాలనా భవనాలు, మౌలిక వసతుల కల్పనకు డిజైన్లు పూర్తి కాకముందే రూ.2500కోట్లు మంజూరు చేశామని, మరో వెయ్యి కోట్లు ఇస్తామని అన్నారు. ఎన్ని భవనాలు కట్టినా నిధులు ఇస్తామని, ముందు కేటాయించిన నిధులు ఖర్చు అయితేనే, బడ్జెట్ నిధులు కేటాయిస్తారని తెలిపారు. హోదా ఇవ్వలేకపోయినా దానికి సమానమైన ప్రయోజనాలను ఇస్తామని కేంద్రం తెలిపిందన్నారు. వెనుకబడిన జిల్లాలకు పెట్టుబడులు పెడితే 15శాతం పెట్టుబడి రాయితీ కల్పించామని అన్నారు. ఏపీని పెట్రోలియం హబ్‌గా ఏర్పాటు చేస్తామని, హెచ్‌పీసీఎల్ సామర్థ్యం విస్తరణ కోసం 20వేల కోట్లు ఇస్తామని వెల్లడించారు. చట్టంలో లేకపోయినా విశాఖకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్(ఐఐపీ) ఏర్పాటు చేశామని హరిబాబు అన్నారు.

ఒంటిమిట్ట చెరువులో ఏడు మృతదేహాలు

ఒంటిమిట్ట: కడప జిల్లా ఒంటిమిట్టలోని చెరువులో మృతదేహాలు కలకలం సృష్టించాయి. రేణిగుంట జాతీయ రహదారిని అనుకుని ఉన్న ఒంటిమిట్ట చెరువులో ఈరోజు స్థానికులు ఏడు మృతదేహాలను గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతులు ఎర్రచందనం కూలీలు అయి ఉంటారని పోలీసులు ప్రాథమికంగా చెబుతున్నారు. వీరిని ఎవరైనా హత్య చేశారా? లేక ఆత్మహత్యకు పాల్పడ్డారా? అన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న సమీప గ్రామాల ప్రజలు తండోపతండాలు అక్కడికి తరలివస్తున్నారు.

జైరాం రమేశ్.. విభజన కపట నాటక సూత్రధారి

ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు

అమరావతి: మాజీ కేంద్ర మంత్రి జైరాం రమేశ్‌పై ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై జైరాం రమేశ్ చేసిన ఆరోపణలను యనమల ఖండించారు. తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఆధారాలుంటే బయటపెట్టాలని సూచించారు. రాష్ట్ర విభజనలో జైరాం రమేశ్ ఆడిన డ్రామా ప్రజలు మరిచిపోలేదని, విభజన కపట నాటక సూత్రధారి ఆయనేనని దుయ్యబట్టారు. విభజన చట్టంలో మార్చలేనన్ని తప్పులు చేసి ఇప్పుడు మార్చండి అనడాన్ని తప్పుబట్టారు.కాంగ్రెస్ డ్రామాలు ఆడినందువల్లే రెండు తెలుగు రాష్ట్రాలలో ఆ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పారని యనమల అన్నారు. చట్టంలో యాజ్ ఫర్ ఫీజిబిలిటీ, విల్ అబ్జర్వ్, షల్ ఎగ్జామిన్ పదాలన్నీ జైరాం రమేష్ నిర్వాకాలేనని దుయ్యబట్టారు. మేము ఛందాలం చేశాం, మీరు శుభ్రం చేయండి అనడం జైరాం రమేష్ నైజానికి నిదర్శనమన్నారు. ఆంధ్రులను అవహేళన చేయడం జైరామ్ రమేష్ మానుకోవాలని యనమల సూచించారు. రెండుసార్లు రాజ్యసభకు పంపి.., కేంద్రమంత్రి అయ్యేందుకు అవకాశం ఇచ్చిన రాష్ట్రానికి ఆయన తీరని ద్రోహం చేశారన్నారు. రాష్ట్రానికి న్యాయం చేయమని టీడీపీ ఎంపీలు పార్లమెంటులో పోరాడుతుంటే కాంగ్రెస్ నేతలు కనీసం పెదవి విప్పడం లేదని తూర్పారబట్టారు. ఏమాత్రం స్పష్టత లేని విభజన చట్టం ఘోస్ట్ రైటర్ అని, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత పరిస్థితికి పూర్తి బాధ్యత జైరామ్ రమేశేనని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే లోపభూయిష్టమైన చట్టం చేసి ఏపికి తీరని అన్యాయం చేశారని.. శాస్త్రీయంగా మార్చలేనంత అశాస్త్రీయంగా చట్టం చేశారని దుయ్యబట్టారు.

హెలికాప్టర్ కూలి 13 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

నుంచి పినోటెపాన్ డి డాన్ లూయిస్ నగరానికి వెళ్తున్న క్రమంలో హెలికాప్టర్‌ను పైలట్ అదుపు చేయలేకపోవడంతో ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో హెలికాప్టర్ 40 మీటర్ల ఎత్తులో ప్రయాణిస్తోందని అధికా రులు తెలిపారు.

ఇరాన్‌లో కుప్పకూలిన విమానం

66 మంది ప్రయాణికులు మృతి?


టెహ్రాన్: ఇరాన్‌లో ఓ ప్యాసింజర్ విమానం కుప్పకూలిపోయింది. ఏస్‌మ్యాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఈ విమానంలో 60 నుంచి 100 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఈ విమానం టెహ్రాన్ నుంచి యసూజ్ ప్రాంతానికి వెళ్ళి ఉంది. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే రాడార్ నుంచి విమానం అదృశ్యమైనట్లు అధికారులు తెలిపారు. అనంతరం సెమిరోమ్ ప్రాంతంలో ఈ విమానం కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న వారందరూ మరణించి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యల నిమిత్తం ఘటనా స్థలానికి చేరుకున్నారు.

మూడు లక్షల కోట్ల పెట్టుబడులొస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సదస్సుల వలన ఏమి ప్రయోజనంలేదని కొన్ని పార్టీల నేతలు మాట్లాడటం దురదృష్టకరమన్నారు. విదేశీయులతో సమ్మిట్ జరిగేటప్పుడు ధర్నాలు వంటి రాద్ధాంతాలు చేయొద్దని లెఫ్ట్ పార్టీలకు సూచించారు. సదస్సులను అడ్డుకోవడమంటే రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగఅవకాశాలపై ఎవరికైనా సందేహాలుంటే ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చొన్నారు. ఒక్కోసదస్సుకు 30కోట్లు ఖర్చుపెడుతుంటే ప్రతిపక్షాలు గోల చేయడం సబబుకాదన్నారు. 30కోట్లు ఖర్చుపెడితేనే ఇప్పటికి 3లక్షల 44వేల 766 కోట్లు పెట్టుబడులు తెచ్చి మూడులక్షల మందికి ఉపాధి కల్పించామన్నారు. ఒక్కటికీ సెక్టర్‌లోనే లక్ష ఉద్యోగాలిప్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రెండుకోట్లు ఖర్చుపెట్టి విదేశీ ప్రయాణాలు విమానాల్లో చేశాం కాబట్టే రెండువేల కోట్లు పెట్టుబడులు తేగలిగామన్న విషయాన్ని ప్రతిపక్షాలు గుర్తించాలన్నారు. వృద్ధిరేటు, వ్యవసాయాభివృద్ధి బాగున్నప్పటికీ రెవెన్యూ, టెక్సేషన్ రావాలంటే పరిశ్రమలు, సర్వీస్ సెక్టర్లు అభివృద్ధి చెందాలన్నారు. రెవెన్యూ వృద్ధి దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మంత్రి గంటా. శ్రీనివాసరావు మాట్లాడుతూ జపాన్, కెనడా, మరోకా, సింగపూర్, యూఏఈ, శ్రీలంక వంటి 39దేశాల నుంచి ప్రతినిదులు, 14దేశాల మంత్రులు సమ్మిట్‌లో పాల్గొంటున్నట్లు ఇప్పటికే ఖరారయ్యిందని మరికొంతమంది హాజరయ్యే అవకాశం వుందన్నారు. గత రెండు సదస్సులలో 876 ఒప్పందాలు కుదుర్చుకుని 11లక్షల 10వేల 195 కోట్లు పెట్టుబడులు, 22లక్షల 240 మందికి ఉపాది ఇచ్చేవిదంగా కృషిచేశామన్నారు. వాటిల్లో వివిద పరిశ్రమలు వివిద కేటగిరీల్లో వున్నాయన్నారు. వీటిని జి, ఆర్ కేటగిరీలుగా విభజించి వాటిలో గ్రేడ్లు ఏర్పాటుచేశామన్నారు. వీటిల్లో జీ1 కేటగిరీలో ప్రొడక్షన్‌లోకి వచ్చిన పరిశ్రమలు చేర్చామని ఇప్పటికి 156 యూనిట్లు, 88వేల47కోట్లు పెట్టుబడులు, ఒకలక్షా58వేల913 మందికి ఉపాది, జీ2లో 13 యూనిట్లు 1714 కోట్లు పెట్టుబడులు, 3390 ఉపాది, జీ3 విభాగం అనగా మిషనరీ లెవల్లో వున్న 28యూనిట్లు, 82672 కోట్ల పెట్టుబడులు, 79వేల720 మందికి ఉపాది, జీ4 సివిల్ వర్క్ అవుతున్నవి 90యూనిట్లు,ఒకలక్షా 45వేల267కోట్లు పెట్టుబడులు,78వేల350మందికి ఉపాది కల్పించామన్నారు. మొత్తం జి విభాగంలో 306 పరిశ్రమలు నెలకొల్పడం 3లక్షల కోట్లు సుమారు పెట్టుబడులతో 3లక్షల 90వేలమందికి ఉపాది కల్పించామని తెలిపారు. ఆర్ విభాగంలో ఆర్1 లో ల్యాండ్ పొజిషన్, అనుమతులు, ఆర్2లో ల్యాండ్ అలాట్ చెయ్యడం, ఆర్3లో ల్యాండ్ అడిగిన వారి వివరాలు ప్రభుత్వం పరిశీలించడం, ఆర్4 డీపీఆర్ స్టేజ్‌లో వున్నవి అని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ఇండస్ట్రీస్ సాల్మాన్ ఆరోఖ్యరాజ్, అడిషనల్ డీజీ గుప్తా, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ లాలం.భవానీ తదితులు పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
సోమవారం 19-2-2018



మళ్లీ సొంత బేనర్లోనే..

ఆరేడేళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతు న్నాడు యువ కథానాయకుడు నాగ శౌర్య. కెరీర్లో మంచి మంచి సినిమా లున్నాయి. విజయాలున్నాయి. కానీ వాటిలో ఏది కూడా కమర్షియల్గా ఇరగాడేసింది లేదు. దీంతో అతడికంటూ ఒక మార్కెట్ లేకపోయింది. కానీ నాగశౌర్య కొత్త సినిమా 'ఛలో' మాత్రం ఒక్కసారిగా అతడికి మంచి మార్కెట్ క్రియేట్ చేసింది. ఈ సినిమా దాదాపు రూ.8 కోట్ల దాకా షేర్ సాధించి.. శౌర్యను హీరోగా మం చి స్థాయిలో నిలబెట్టింది. ఈ చిత్రాన్ని స్వయంగా నాగశౌర్య కుటుంబమే నిర్మించడం విశేషం. కొత్త దర్శకుడు వెంకీ కుడు ములను దర్శకుడిగా పరిచయం చేస్తున్న శౌర్య ఫ్యామిలీ చేసిన ప్రయత్నం మంచి ఫలితాన్ని చ్చింది. నిర్మాతగా తొలి ప్రయత్నంలోనే మంచి ఫలితాన్నందు కోవడంతో శౌర్య మళ్లీ సొంత ప్రొడక్షన్లో సినిమా చేయడానికి రెడీ అయిపోతున్నాడు.

అదరహో...డాగ్ షో




విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వైజాగ్ కెనైన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఎంవీపీ కాలనీలో గల ఆల్వార్‌దాస్ మైదానంలో ఆదివారం నిర్వహించిన డాగ్ షో చూపరులను ఆకట్టుకుంది. ఈ డాగ్ షోను ఇందిరాగాంధీ జూ పార్కు క్యూరేటర్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో సుమారు 40 జాతులకు చెందిన సుమారు 550 శునకాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వైజాగ్ కెనైన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ వి.పెదసోములు మీడియాతో మాట్లాడుతూ మనుషులకి అత్యంత విశ్వసనీయమైనవి శునకాలని తెలిపారు. శునకాల పెంపకంపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రదర్శనను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. శునకాలు ఎంతో నమ్మకంగా ఉంటూ ఎన్నో విధాలుగా మనలను కాపాడుతున్నాయని చెప్పారు. ఈ డాగ్‌షోకి అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. సుమారు 550 శునకాలు పాల్గొన్నాయని చెప్పారు. వీటికి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికేట్‌ను అందజేస్తామన్నారు. అలాగే పోటీల్లో గెలుపొందిన వాటికి బహుమతులు అందజేస్తామన్నారు. వైజాగ్ కెనైన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎం.భాషా మాట్లాడుతూ ఈ డాగ్ షోలో పగ్స్, గ్రేట్ డేన్, కాకర్ స్పాండియల్, చిహూహ, జర్మన్ షెపర్డ్, డాబర్‌మేన్, బాక్సర్, తదితర జాతులకు చెందిన శునకాలు పాల్గొన్నాయన్నారు. వీటికి ఫ్యాషన్ షో, నడక, తదితర అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమం లో వైజాగ్ కెనైన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్య క్షులు పి.ప్రకాష్, కోశాధి కారి ఎ.ఎస్.రావు, తదితరులు పాల్గొన్నారు.







ప్రేమతో అతడికి..



అధికారికంగా ప్రకటించకపోయినా శ్రుతి హాసన్ ప్రేమలో పడ్డ విష యం స్పష్టం. బ్రిటన్ కు చెందిన థియేటర్ ఆర్టిస్ట్ మైకేల్ కోర్సల్‌తో ఆమె కొంత కాలంగా చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రేమ.. పెళ్లి.. గురించి ఖరారు చేయకపోయినా మైకేల్ తనకు చాలా స్పెషల్ అనే విషయాన్ని చెప్పకనే చెప్పింది శ్రుతి. గత నెలలో శ్రుతి హాసన్ పుట్టిన రోజు సందర్భంగా అమెరికాలో ఆమె వెంటే ఉన్నాడు మైకేల్. అంతకుముందు మైకేల్ ఇండియాకు వచ్చి శ్రుతితో కలిసి మీడియా కెమెరాలకు పలుమార్లు చిక్కాడు. ఒక కార్యక్రమంలో అతను తమిళ స్టయిల్లో పంచెకట్టులోనూ కనిపించడం.. పక్కన కమల్ కూడా హ్యాపీగా కనిపించడంతో శ్రుతి-మైకేల్ పెళ్లి ఇక లాంఛనమే అన్న అభిప్రాయం వ్యక్తమైంది. తాజాగా మైకేల్ తనకు ఎంత స్పెషలో చాటి చెప్పేలా ట్విట్టర్లో ఒక మెసేజ్ పెట్టింది శ్రుతి. మైకేల్ పుట్టిన రోజు సందర్భంగా శ్రుతి పెట్టిన మెసేజ్ చూస్తే అతడిపై ఆమె ప్రేమ ఎంతటితో అర్థమవుతుంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
సోమవారం 19-2-2018

టెట్ సమాచారం కోసం ప్రత్యేక సెల్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జిల్లాలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్)-2018కు హాజరుకానున్న అభ్యర్థుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్లు డీఈవో బి.లింగేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుంచి మార్చి 3వరకు జరగనున్న ఈ కంప్యూటర్ బేస్ట్ టెట్ పరీక్షకు సంబంధించి ఏ సమాచారం గురించైనా వివరించేందుకు గుర్రంపాలెం జిల్లా ప్రధానోపాధ్యాయుడు జేఎస్ఎస్.శాస్త్రి అందుబాటులో వుంటారని ఆయన తెలిపారు. వివరాలకు 9505041068 నెంబర్‌కు సంప్రదించా వచ్చని తెలిపారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తే సహించం



మాట్లాడుతున్న అభిమన్యు, నరసింగరావు

పోరాటాన్ని ఉధృతం చేస్తాం
36 గంటల నిరాహార దీక్ష ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు నరసింగరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం జీవీయంసీ ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద ప్రభుత్వ రంగ కార్మిక నాయకుల 36 గంటల పాటు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని ఆదివారం ఉదయం బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.అభిమన్యుతో కలిసి నరసింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డీసీఐను ప్రైవేటీకరించాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో వాటాలను అమ్మాలని ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. 2017 నవంబర్‌లో డిసిఐను నూరు శాతం ప్రైవేట్ చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిందని, రూ.20వేల కోట్ల విలువచేసే విశాఖ స్టీల్‌ప్లాంట్ వాటాలను రూ.490 కోట్లకు అమ్మాలని కూడా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించిందన్నారు. దీనికి నిరసనగా గత మూడు నెలల నుంచి పోరాటాలు సాగుతున్నాయన్నారు. డీసీఐ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తెలుగుదేశంతో సహా, అన్ని పార్టీలు పార్లమెంట్‌లో కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశాయన్నారు. అయినా బీజేపీ ప్రభుత్వం డీసీఐని నూరు శాతం ప్రైవేటీకరిస్తామని ఇటీవల కూడా పార్లమెంట్‌లో ప్రకటించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మొండిగా డిసిఐ, స్టీల్‌ప్లాంట్ల ప్రైవేటీకరణ అనుకూల ప్రయత్నాలు కొనసాగిస్తే కార్మిక పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికవర్గ ఐక్య పోరాటాలతో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని స్పష్టంచేశారు. ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పోరాటాన్ని తీవ్రతరం చేయడానికి ఈ నెల 19న నగరంలో జాతీయ ప్రభుత్వ రంగ స్టీరింగ్ కమిటీ నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. దేశంలోని కీలక ప్రభుత్వ రంగ ట్రేడ్ యూనియన్ నాయకులు ఈ సమావేశానికి హాజరవుతారన్నారు. స్టీల్, కోల్, ఆయిల్, పోర్ట్, బీఎస్ఎన్ఎల్, తదితర ప్రభుత్వరంగ ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొంటారన్నారు. దీనిలో భాగంగా 36 గంటల పాటు నిరాహార దీక్షను చేపట్టడం జరిగిందన్నారు. సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, విశాఖ పోర్టు యూనియన్ గౌరవ అధ్యక్షులు వి.ఎస్.పద్మనాభరాజు పాల్గొన్నారు. 36 గంటల నిరాహార దీక్షలో స్టీల్‌ప్లాంట్, పోర్టు, డీసీఐ, బీహెచ్‌ఈఎల్ కంపెనీలకు చెందిన కె.వి.సత్యనారాయణ, టి.వి.కె.రాజు, కె.సత్యనారాయణ, జె.సత్యనారాయణ, వి.నల్లయ్య, జి.శ్రీనివాస్, షరీఫ్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం

మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: యోగా, ధ్యానం, నడక, వ్యాయామంతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా వుంటారని, ఆరో గ్యమే మహాభాగ్యమని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆర్కే బీచ్‌లో రోహిత్ ఫౌండేషన్, లివ్‌లైఫ్ హాస్పటల్స్ సంయుక్తంగా స్థూ లకాయం నివారణ కోసం నిర్వహిం చిన ర్యాలీ, సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ స్మార్ట్‌సిటీ గా ఎదుగుతున్న విశాఖలో వున్న వారంతా స్మార్ట్‌గా వుండాల న్నారు. ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా రోజులో ఒకగంట వ్యాయా మం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో వుం చుకుని పాఠశాలల్లో ఫిజికల్ శిక్షణను క్రమం తప్పకుండా ఇప్పిస్తున్నా మన్నారు. ఆటల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభచూపిన విద్యార్థు లకు మార్కుల్లో మరింతశాతం పెంచుతున్నామన్నారు. లివ్‌లైఫ్ హాస్పి టల్స్ అధినేత డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ ఒబేసిటీ వలన 53 రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా వుందన్నారు. షుగర్, బీపీ, కేన్సర్, హార్ట్‌స్ట్రోక్ వంటి ప్రమాదకర మైన దీర్ఘకాలిక వ్యాదులు వస్తాయ న్నారు. ప్రతిఒక్కరూ స్థూలకాయం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆహారనియమాలు పాటించడం, వ్యాయామం చెయ్యడం వంటి అలవాట్లవలన స్థూలకాయాన్ని దూరం చెయ్యవచ్చా న్నారు. అధికసంఖ్యలో ర్యాలీలో పాల్గొన్న కంకటాల సిబ్బందిని డాక్టర్ నందకిషోర్ అభినందించారు. ఈకార్యక్రమంలో ఏఎం సీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఛాంబర్‌ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సాంబ శివరావు, డాక్టర్లు నీరుకొండ ప్రసాద్, నాగేశ్వరావు, అంజిబాబు, గౌతమి కేన్సర్ ఫౌండేషన్ ప్రతినిధి గుర్మీత్ పాల్గొన్నారు.



నేవల్ డాక్‌యార్డ్ కాపు తెలగ బలిజ అసోసియేషన్ భవన నిర్మాణ గోడపత్రికను రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ నెల 24న దీనికి శంకుస్థాపన జరగనుంది. ఈ సందర్భంగా డాక్‌యార్డ్ ఉద్యోగులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షుడు చిరంజీవి, పలువురు డాక్‌యార్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.
- విశాఖపట్నం, న్యూస్‌లీడర్

మీడియా విస్తరణతో సమాజాభివృద్ధి



లోగో ఆవిష్కరిస్తున్న చల్లా రామకృష్ణ

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: సమాజానికి ఉపయోగపడే మీడియా వృద్ధి చెందడం ఆనందాయకమని ఏయూ జర్నలిజం విభాగాధిపతి ఆచార్య చల్లా రామకృష్ణ తెలియజేశారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం యూనివర్స్ వెబ్ ఛానెల్ లోగోను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వెబ్‌ఛానల్ పేరుతో పకృతి సంరక్షణ, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై కేంద్రీకరిస్తూ లాంచ్ చేయడం పట్ల జర్నలిజం విద్యార్థి, ఎమ్. తిరుపతిరావును అభినందిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, బోడిశెట్టి దుర్గారావులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యోదయ సైన్స్ ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: విద్యార్థుల్లో వున్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా విద్యోదయ పాఠశాల యాజ మాన్యం అద్భుతంగా సైన్స్ ఎగ్జిబి షన్‌ను ఏర్పాటు చేయడం అభినం దనీయమని దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. అల్లిపురం నీలమ్మవేపచెట్టు దరి వున్న విద్యోదయ పాఠశాల్లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ ఆకృతుల సైన్స్ ప్రాజెక్ట్‌లను ఆయన తిలకించారు. అనంతరం మీడి యాతో మాట్లాడుతూ ప్రతి రోజు నిత్యం మన జీవితం సైన్స్‌తో ముడి పడివుందని, అటువంటి సైన్స్‌పై పురోగతి సాధించేందుకు విద్యార్థి దశ నుండే అలవరుచుకునేవిధంగా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆనం దాయకమన్నారు. దక్షిణ నియో జక వర్గంలో వున్న పాఠశాలల్లో వి ద్యో దయ పాఠశాల పిల్లల భవిష్య త్తుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని చెప్పారు. తన జోక్యంతో ఎంతో మంది విద్యా ర్థులకు ఫీజు రాయితీలు, పేద విద్యా ర్థులకు ప్రోత్సహకాలు, ఉచిత విద్య ను అందించడం పట్ల ప్రిన్సిపల్ అం డ్ డైరె క్టర్ భగీ రథను అభినందిస్తు న్నానని తెలిపారు. అనంతరం ఎ మ్మెల్యేను యాజమాన్యం దిరు సత్కా రం చేశారు. ప్రిన్సిపాల్ భగిరథ మాట్లాడుతూ ఏటా విద్యార్థులకు అనేక కార్యక్ర మాలు ఏర్పాటు చేస్తున్నా మని అందులో భాగం గానే నేడు సైన్స్‌పై విద్యార్థుల కు అవగాహన, ఆశక్తి మెరుగు పరిచేం దుకు ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో అధ్యాప కులు శ్రీదేవి , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌కు ఆడారి కిషోర్ ఆదర్శనీయుడు

బీసీ వెల్ఫేర్ డీడీ గీతాదేవి



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: నిర్విరామంగా గత 369 రోజులుగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆడారి కిషోర్‌కుమార్‌ని ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పాల్గొనాలని బీసీవెల్ఫేర్ జిల్లాఅధికారి గీతాదేవి తెలిపారు. స్వచ్ఛభారత్ నిర్వహణలో హ్యూమన్‌స్టోరీ విభాగానికి గాను ఆడారి కిషోర్‌కుమార్‌కి లిమ్కాబుక్ ఆఫ్‌రికార్డ్సులో స్థానం దక్కినందు కు గాను ఆదివారం రివార్డుస్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక హెూటల్లో అభినందనసభ ఏర్పాటుచేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ నగరానికి గతంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 3వస్థానం వచ్చిందని ఈసంవత్సరం అందరూ కృషిచేసి ప్రథమస్థానం సాధించేందుకు అందరూ కృషి చేయాల న్నారు. స్వచ్ఛభారత్ అంబాసిడర్ ప్రొఫెసర్ బాలమోహనదాస్ మా ట్లాడుతూ గత 368 రోజులుగా నిర్విరామంగా ఢిల్లీ, జమ్మూకాశ్మీర్, కేరళ, ఒడిస్సా, తెలంగాణ వంటి రాష్ట్రాలతో పాటు ఏపీలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కిషోర్‌కుమార్‌కి లిమ్కాబుక్‌లో స్థానం దక్కడం అభినం దనీయమన్నారు. దేశంలో వున్న 100కోట్ల మంది జనాభా ప్రతిరోజూ 5 నిముషాలు స్వచ్ఛభారత్‌లో పాల్గొంటే నెలరోజుల్లో దేశమంతా పరిశుభ్రమ వుతోందన్నారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ అడిషినల్‌ఎస్‌పీ జయనారాయణ, డాక్టర్ చలపతిరావు, లేపాక్షీశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



సంతకాలు చేస్తున్న దృశ్యం

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని బిఎస్ఎన్ఎల్ ఆల్ ఇండియా కార్యదర్శి అభిమన్యు డిమాండ్ చేశారు. ఈ మేరకు దాబాగార్డెన్స్ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం దరి బిఎస్ఎనఎల్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సంతకం చేశారు. ఆయనతో పాటు సిఐటీయు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్. నర్సింగరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ డీసీఐ లో 100 శాతం, విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 10 శాతం వాటా లు అమ్మే ప్రతిపాదన విరమించుకోవాలన్నారు. సెల్‌టవర్స్ బీఎస్ఎన్ఎల్ నుండి విడగొట్టి సెపరేట్ సెల్‌టవర్ కంపెనీ పెట్టే యోచన మానుకోవాలని, బీఎస్ఎన్ఎల్ సంస్థను నిర్వీర్యం చేసే ప్రతిపాదనలు విడనాడాలని డిమాండ్ చేశారు. విశాఖ నగర అభివృద్ధికి కారణం ప్రభుత్వరంగ సంస్థలే నని ఇప్పుడు వాటిని ప్రభుత్వాలు పూర్తిగా నాశనం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 23వ తేదీన బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ఛలో సంచార్ భవన్ న్యూఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ప్రభుత్వం ఈ విధానం ఉపసంహరించుకోకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిఎస్ఎన్. రాజు, జిల్లా కార్యదర్శి పితసిహెచ్‌వి. సాగర్, జగ్గునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వినికిడి సమస్యకు కాక్లియర్ ట్రాన్స్‌ప్లెంట్



ఆరిలోవ : చిన్నపిల్లల్లో వినికిడి సమస్యకు కాక్లియర్ ట్రాన్స్‌ప్లెంట్ శస్త్రచికిత్స గొప్పవరమని ఆంధ్రమెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ అన్నారు. ప్రపంచ వైద్య పరిశోధనలో అత్యంత గొప్ప ఆవిష్కరణలో ఈ శస్త్రచికిత్స ఒకటన్నారు. ఆదివారం ఆరిలోవ హెల్త్ సిటీలో శుశ్రుత ఇ.ఎన్.టి ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ సుధాకర్ మాట్లాడారు. ఆస్పత్రి చైర్మన్ ఎస్ కె.ఇ. అప్పారావ్ మాట్లాడుతూ ఎన్.టి.ఆర్. వైద్యసేవ ద్వారా వినికిడి సమస్య వున్న చిన్నారులకు ఆరు లక్షలు ఖరీదైన చికిత్సను ఉచితంగా చేస్తున్నామన్నారు. ఈ నెలలో 11 మందికి విజయవంతగా చికిత్స చేశామన్నారు. ఈ సమా వేశంలో డాక్టర్ కృష్ణంరా, డాక్టర్ సరోని,స్వరా సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్ ,ధ్వని సంస్థ ప్రతినిది నరేంద్ర పాల్గొన్నారు.

ఎస్టీలో చేర్చేవరకు పోరాటం



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని మత్స్యకార ఎస్టీ సాధన సమితి చైర్మన్, మాజీ కార్పొరేటర్ బుద్దా నీలకంఠం డిమాండ్ చేశారు. 2వ వార్డులో ఆదివారం జాలరీపేట గాంధీ విగ్రహం దరి 54వ రోజు రిలేనిరహార దీక్ష కొనసాగింది. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులు ఎస్టీలో చేర్చేవిధంగా న్యాయం చేసే నిర్ణయం తీసుకుని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెయ్యిల సూరిబాబు, కోలా చిన్నా రావు, పోలాకి రాజరావు, చోక్కా అప్పారావు, మూగి రాము, పండా ప్రకాష్, దాసువాసుపల్లి జానికిరావు, సిహెచ్ పాపయ్య, షణ్ముఖరావు పాల్గొన్నారు.

పాత్రికేయుల సంక్షేమమే ఏపీడబ్ల్యుజేఎఫ్ ధ్యేయం



గుర్తింపు కార్డులను అందజేస్తున్న గంట్ల శ్రీనుబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పాత్రికేయుల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ధ్యేయమని ఏ.పీ.డబ్ల్యు.జే.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. 2018 సంవత్సరానికిగాను సభ్యత్వ నమోదు, గుర్తింపు కార్డుల జారీ కార్యక్రమాన్ని ఆదివారం సీతమ్మధారలోని నార్ల వెంకటేశ్వర రావు భవన్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ త్రీ బెడ్ రూమ్ ఇల్లు వచ్చేలా కృషి చేస్తున్నామని త్వరలో ఇది కార్యరూపం దాల్చనుందని వెల్లడించారు. జర్నలిస్టులందరికీ ఆరోగ్యబీమా, అక్రిడేషన్ కార్డులు జారీ అయ్యేలా కృషి చేస్తున్నామని వివరించారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వంతోపాటు జిల్లా అధికారులు సహకరించాలని కోరారు. ఏ.పీ.డబ్ల్యు.జే.ఎఫ్ నగర శాఖ కార్యదర్శి పి.నారాయణన్ మాట్లాడుతూ తొలిరోజు సభ్యత్వ నమోదుకు అనూహ్యమైన స్పందన లభించిందని దాదాపు వంద మంది సభ్యులుగా చేరారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏ.పీ. బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేసన్ నగర శాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఏ.పీ.డబ్ల్యు.జే.ఎఫ్ నగర శాఖ సంయుక్త కార్యదర్శులు పి.కామన్న, ఎం.ఎ.ఎస్.పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానం వెలికితీతకై వైజ్ఞానిక ప్రదర్శన

- హాజరైన నాలుగు జిల్లాల 1200 మంది విద్యార్థులు, టీచర్లు
- రాష్ట్ర వ్యాప్తంగా 3857 ప్రాజెక్టులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: శాస్త్రీయ విజ్ఞానం వెలి కితీసేందుకు ప్రభుత్వాలు ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ కార్య క్రమం చేపట్టిందని జిల్లా విద్యాశాఖ అధికారి బి. లిం గేశ్వర రెడ్డి తెలిపారు. సీతంధార ఎస్ఎఫ్ఎస్ పాఠ శాల ఆవరణంలో నాలుగు జిల్లాలకు సంబంధించి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయన వివరాలు వెల్లడించారు. విశాఖ జిల్లాలో 20 వ తేదీ వరకు మూడు రోజులు ఈ కార్యక్రమం జరుగు తుంద న్నారు. దీనిలో పాల్గొనేందుకు శ్రీకాకుళం నుండి 290, విజయనగరం 51, తూర్పు గోదవరి జిల్లా నుండి 164, విశాఖ నుండి 116 మంది విద్యార్థులు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నారన్నారు. అలాగే ఒక్కొక్క ట్రైనింగ్ టీచర్ 621 కలిపి మొత్తం 1242 మంది హాజరైయ్యారన్నారు. దేశ యువత విద్యా ర్థిదశలోనే విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక అంశములపై ప్రోత్స హించి దేశ భవిష్యత్తు అవసరాల మేరకు బావితరాలను శాస్త్రవేత్తలుగా అత్యంత ప్రతిభవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ఆన్‌లైన్ ద్వారా 10 నుండి 15 సంవత్సరాల వయస్సు కలిగిన 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువు కున్న విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి గంటా శ్రీనువాసురావు, ముఖ్య అతిథిగా పాల్గొంటారని, వారితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓలు పాడేరు వివివి. రమణ, యలమంచిలి నుంచి వి, సునీతా, డీసీఈ బోర్డు సెక్రటరీ ఎవిఎస్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటిముందు బాలింత దీక్ష



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మోసం చేసిన ప్రియుడి ఇంటి ముందు 10రోజుల బిడ్డతో ఓబాలింతరాలు నిరసన దీక్షకు దిగింది. తనను ప్రేమించి, గర్భవతిని చేసిన పార్టు పెళ్లి చేసుకొని ఇంట్లోకి తీసువెళ్లాలని డిమోండ్ చేసింది. డీఎన్ఏ పరీక్షకు కూడా తాను సిద్ధమని తెలిపింది. బాధితురాలి కథనం మేరకు విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధి చిలకపేటకు చెందిన బొంది చిన్న అప్పారావు కుమార్తె బొంది దేవి(19) అదే వీధిలో నివాసం వుంటున్న చింతకాయల రాజమ్మ కుమారుడు చింతకాయల అప్పన్న మూడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి యువతిని లోబర్చుకున్నాడు. ఆమె గర్భవతి కావడంతో పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు ఈ నెల 7న దేవీ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అదే రోజు అప్పన్న వేరొక అమ్మాయిని తీసుకుని పరారయ్యాడు. దీంతో బాధితురాలు దిగ్రాంతికి లోనయ్యింది. అప్పటి వరకు పెళ్లి చేసుకుంటానని చెప్పి వేరే అమ్మాయితో పరార్ అయిన అప్పన్నపై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. పోలీసులు అప్పన్నను పట్టుకున్నారు. దేవిని పెళ్లి చేసుకుంటానని చెప్పిన అప్పన్న మరుసటి రోజు మాటమార్చాడు దేవిని పెళ్లి చేసుకోనని దేవికి పుట్టిన బిడ్డకు తనకు ఏ సంబంధం లేదని తెగేసి చెప్పాడు, దీంతో బాధితురాలు అప్పన్న ఇంటి ముందు నిరసన దీక్షకు దిగింది. పెళ్లి చేసుకొని ఇంట్లోకి తీసుకెళ్లే వరకు దీక్ష కొనసాగిస్తానని బాధితురాలు స్పష్టం చేసింది.

గ్రంథాలయ గాంధీ వెంకటప్పయ్య

ఉదయ్‌కుమార్‌కు అవార్డు బహుకరణ



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: గంథ్రాలయం అభివృద్ధికి 6 దశాబ్దాల నుండి కృషి చేసిన గ్రంథాలయ గాంధీ డాక్టర్ వెలగ వెంకటప్పయ్య సేవలు స్థిరస్థాయిగా నిలిచిపోతాయని వక్తలు కొనియాడారు. విశాఖ పౌరగ్రంథాలయంలో ఆదివారం సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ ఆధ్వర్యంలో వెంకటప్పయ్య తృతయ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అతిథిగా పాల్గొన్న పి. ఉదయ్‌కుమార్‌కు గ్రంథాలయ పాలకుల అవార్డును వెంకటప్పయ్య జ్ఞాపకార్థం అందజేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ నేడు ఎంతో మందికి విద్యను అందించే గ్రంథాలయాలు అభివృద్ధి చెందాలని ఆయన ప్రతినిత్యం కృషి చేసేవారన్నారు. గ్రంథాల యాలు వున్నంతవరకు ఆయన జ్ఞాపకాలు గుర్తుంటా యని కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ వీసీ వి. బాలమోహన్‌దాస్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వెంకటప్పయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీపీఎల్ అధ్యక్షుడు పీఎస్ఎన్.మూర్తి, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో మాజీ డైరక్టర్ ఎ. రామకృష్ణరావు, ఎస్‌పీపీఎల్ కార్యదర్శి వి. పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 5న ఢిల్లీ ధర్నాకు తరలిరావాలి



రాష్ట్ర ప్రయోజనాలు రాబోట్టుకోవాలి
ఏపీ విశ్వవిద్యాలయాల మేధావుల ఫోరం ప్రతినిధి దారా నాగేశ్వరరావు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రయోజనాలు రాబోట్టుకునేందుకు 14 విశ్వవిద్యాలయాల విద్యార్థులు, యువత మార్చి5న చేపట్టనున్న ఢిల్లీ ధర్నాలో పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేస్తున్న కమిటీ, ప్రతిపక్షం నేతలు ఏసీ రూంలు వదిలి రోడ్లుపైకి రావాలని ఏపీ విశ్వవిద్యా లయాల మేధావుల ఫోరం ప్రతినిధి డాక్టర్ దారా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఆది వారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో గత వారం రోజులుగా జరుగుతున్న పరిణామాలు సామాన్యప్రజలకెవరికి అర్థంకాకున్న వున్నాయని అన్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తుపై ప్రశ్నించదానికి తన గొంతు ఒక్కరిది చాలడం లేదని ఫెక్ట్ ఫైండ్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. కాగా దానిలో విశ్వవిద్యాలయాల్లో వున్న ఏ ఒక్క ప్రొఫిసర్లును గానీ, మేధావులను గానీ సంప్రదించకపోవడం శోచనీయమన్నారు. ఆంధ్రా సమస్యపై హైదారాబాద్‌లో పవన్ కమిటీ వేయడం సిగ్గుచేటు అన్నారు. విజయవాడలో ఈ కమిటీ సమావేశం ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఈ కమిటీలు నూతన డ్రామాలకు మాత్రమేనని మండిపడ్డారు. తక్షణమే కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రోడ్లుపైకి వచ్చి పోరాటం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రతినిధులు డాక్టర్ ప్రకాశ్‌రావు, ఎం. కుశాల్ పాల్గొన్నారు.

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం

శు.చవితి (మర్నాడు సూ.ఉ.ముందు) తె.5:15 వరకు
ఉత్తరాభాద్ర మ.1:27 వరకు
వర్జ్యం రా.1:41 నుండి 3:18 వరకు
దు.ము: మ. 2-46 నుండి 3-40 వరకు
రా.కా: ఉ. 7-46 నుండి 9-23 వరకు

కర్ణాటకకు ఊరట

కావేరీలోకి తగినన్ని నీరు చేరనప్పటికీ, తమిళనాడుకు నీరు విడుదల చేయాలనడం భావ్యం కాదని కర్ణాటక ప్రభుత్వం వాదించింది. ట్రిబ్యునల్ అవార్డులు, చట్టాలు అన్ని పక్షాలకు న్యాయం చేయాలి. ప్రజలు తమకు అన్యాయం జరిగిందని భావిస్తే, ఎంత బలమైన చట్టాలైనా అమలుచేయడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు కర్ణాటకకు ఊరట కలిగించడం వల్ల, తమిళనాడుకు మిగతా 177.2 టీఎంసీల జలాలు విడుదల చేస్తుందనే భరోసా ఏర్పడుతున్నది. కావేరీ జలాల పంపకం వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కర్ణాటకకు ఊరట కలి గిస్తున్నది. అయితే కావేరీ జల వివాద ట్రిబ్యునల్ కేటాయింపు విధానాన్ని న్యాయ స్థానం దాదాపుగా ఆమోదించడం వల్ల తమిళనాడుకు కూడా భారీ నష్టం కలిగిం చినట్టు కాదు. 2007లో వచ్చి న ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం తమిళనాడు రాష్ట్రానికి కర్ణాటక 192 టీఎంసీల (అడుగుల) నీరు వదలాల్సి ఉంది. కాగా, సుప్రీంకోర్టు తాజాగా కర్ణాటకకు తమిళనాడు వాటా నుంచి 14.75 టీఎంసీలు కేటా యించింది. దీంతో ఇక కర్ణాటక బిళిగుండ్లు ప్రాజెక్టు నుంచి మెట్టూరు డ్యామ్‌కు 177.2 టీఎంసీలు వదలాల్సి ఉంటుంది. మొత్తంగా చూస్తే కావేరీ జలాల నుంచి తమిళనాడు గతంలో 419 టీఎంసీల కేటాయింపు ఉండగా, ఇప్పుడు కొంచెం తగ్గి 404.25 టీఎంసీలు పొందుతుంది. కేరళకు 30 టీఎంసీలు, పుదుచ్చేరికి ఏడు టీఎంసీల కేటాయింపు యథాతథంగా ఉన్నది. తీర్పును ఏ పక్షమూ ఉల్లంఘించకూడదని ముగ్గురు సభ్యుల ధర్మాసనం స్పష్టంగా చెప్పింది. బెంగళూరు ప్రపంచస్థాయి నగరం అనీ, నీటి అవసరాలు అనేకవిధాలుగా పెరిగాయనీ న్యాయస్థానం అభిప్రాయపడ్డది. మంచినీటి అవసరాలు అన్నిటికన్నా ప్రాధాన్యం పొందుతాయని కూడా స్పష్టంచేసింది. బెంగళూరుకు పెరుగుతున్న అవసరాలను ట్రిబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదు. ఈ నగరం అరువై శాతం భూగర్భ జలాలతో తన అవసరాలు తీర్చుకుంటుందని భావించింది. కానీ, నగర జనాభా భారీగా పెరుగడం వల్ల భూగర్భ జలాలు అడుగంటాయనీ పేర్కొంటూ, బెంగళూరు నగరానికి న్యాయస్థానం 4.75 టీఎంసీల నీటిని కేటాయించింది. బెంగళూరు నగరం కావేరీ బేసిన్‌కు బయట ఉన్నది కావడం గమనార్హం. ఈ వివాదాన్ని సుప్రీంకోర్టు విచారించడానికి కేంద్రం మొదట్లో అభ్యంతరం చెప్పింది. 1956 అంతర్రాష్ట్ర జల వివాద చట్టం, రాజ్యాంగంలోని 262(2)ను ఉమ్మడిగా పరిగణనలోకి తీసుకుంటే, ట్రిబ్యునల్ అవార్డు అంతిమమని, దీనిపై అప్పీళ్ళను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించకూడదని కేంద్రం వాదించింది. కానీ కోర్టు గతంలోనే ఈ వాదనను తిరస్కరించింది. 136 అధికరణం ప్రకారం న్యాయం పొందడం రాజ్యాంగ హక్కు అనీ, శాసనం ద్వారా దీనిని హరించడం సాధ్యం కాదని స్పష్టంచేసింది. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు, కర్ణాటక ప్రజలు తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందడం నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పును అర్థం చేసుకోవలసి ఉంది. పదిహేనేండ్ల పాటు ఈ కేటాయింపుల్లో మార్పు ఉండదని సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. ఈ తీర్పు ప్రభావం రెండు రాష్ట్రాలలో ఉండవచ్చునని భావించి ఇప్పట్లో మార్పు ఉండదని స్పష్టంగా చెప్పి ఉంటుంది. కేటాయించిన అవసరాలకు వాడకుండా, ఇతర అవసరాలకు మళ్లించకూడదని కూడా కోర్టు స్పష్టంగా చెప్పడం గమనార్హం. ట్రిబ్యునల్ నదీజలాలను న్యాయబద్ధ ఉపయోగం ప్రాతిపదికగా పంపిణీ చేయడం సబబే అని న్యాయస్థా నం సమర్థించింది. న్యాయబద్ధత, హేతుబద్ధత అంశాలను ప్రాతిపదికగా తీసుకోవడం సబబే అని పేర్కొన్నది. భూగర్భజలాలను పరిగణనలోకి తీసుకోవడం ఇదే మొదటిసారి. ఇప్పటివరకు ట్రిబ్యునళ్లు ఈ అంశాన్ని స్పృశించలేదు. తమిళనాడులో 20 టీఎంసీల భూగర్భ జలాలను ట్రిబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదని అంటూ, పది టీఎంసీలను వాడుకోవచ్చునని సుప్రీం కోర్టు పేర్కొంది. పది టీఎంసీలు భూగర్భజలాల ద్వారా తీసుకోవచ్చు కనుక, తమిళనాడుకు తగ్గించింది 4.75 టీఎంసీలేనని కోర్టు అభిప్రాయం. ట్రిబ్యునల్ అవార్డుపై ప్రధాన అభ్యంతరం కర్ణాటక నుంచి అయినప్పటికీ, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి కూడా తమకు అన్యాయం జరిగిందని వాదిస్తున్నాయి. తాజా తీర్పు కూడా ఏ పక్షానికి పూర్తి సంతృప్తిగా ఉండకపోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఇక్కడ ప్రధానంగా నష్టపోయామని బాధపడుతున్నది కర్ణాటక. తమిళనాడు మద్రాసు రెసిడెన్సీలో భాగంగా ఉన్నప్పుడు, మైసూరు సంస్థానంతో కుదిరిన ఒప్పందం 1974 నాటికి కాలం చెల్లిపోయింది. నీటి లభ్యతకు అనుగుణంగా తమ పంటల వ్యవస్థ ఉన్నందువల్ల తమ వాటా తగ్గిం చకూడదనేది తమిళనాడు వాదన. కానీ న్యాయబద్ధమైన పంపిణీ జరుగలేదనేది కర్ణాటక భావన. ట్రిబ్యునల్ తమిళనాడుకు 419 టీఎంసీలు, కర్ణాటకకు 270 టీఎంసీలు, కేరళకు 30 టీఎంసీలు, పుదుచ్చేరికి ఏడు టీఎంసీలు కేటాయించింది. ఇప్పుడు న్యాయస్థానం తమిళనాడు వాటా నుంచి స్వల్పంగా తగ్గించి, కర్ణాటకకు కేటాయించింది. గతంలో ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం, కర్ణాటక నీరు విడుదల చేయాలని తమిళనాడు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నీటిని విడుదల చేయమంటూ సుప్రీంకోర్టు ఆదేశించినప్పుడు కర్ణాటకలో ఆందోళన భగ్గుమన్నది. కావేరీలోకి తగినన్ని నీరు చేరనప్పటికీ, తమిళనాడుకు నీరు విడుదల చేయాలనడం భావ్యం కాదని కర్ణాటక ప్రభుత్వం వాదించింది.

బకాయిలు బయట పెట్టాలి..!


మాల్యా, నీరవ్ మోదీల పరంపర కొనసాగితే బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లి ఈ మొత్తం డిపాజిట్లు హరించుకుపోయే ప్రమాదం ఉన్నది. బ్యాంకుల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. దీనికి సులువుగా చాలామంది బ్యాంకుల ప్రైవేటీకరణను సూచిస్తున్నారు. ప్రైవేటీకరణతో అన్ని కష్టాలు తీరిపోవు. అప్పుడుండే కష్టాలు అప్పటివే. నష్టాలను జాతీయం చేసి లాభాలను ప్రైవేటీకరణ చేయటం తగదు. దానికన్నా పీఎస్‌బీల అన్నింటిని బహిరంగపరిచేలా చర్యలు చేపట్టాలి. దేశ ఆర్థిక పురోగతి బ్యాంకుల పరిపుష్టిపై ఆధారపడి ఉంటుంది. నిరర్థక ఆస్తులు, రాజకీయ నాయకుల జోక్యం, అధికారుల అవినీతి, ఉద్దేశపూరిత ఎగవేతలు, బోగస్ ట్రాక్ రికార్డుల వంటి సమస్యలను ఎదుర్కొంటున్న బ్యాంకులకు నీరవ్ మోదీ ఒక కొత్త సవాలు విసిరాడు. బ్యాంకింగ్ వ్యవస్థలో లొసుగులు అందరూ అంటున్నట్టు విజయ్ మాల్యా, నీరవ్ మోదీలను ఒక గాటిన కట్టలేం. ఈ ఉదంతంలో విజయ్ మాల్యా విష యం వేరు. మాల్యా తన వ్యాపారాల కోసం బ్యాంకుల దగ్గర రూ.9 వేలు అప్పుగా తీసుకొని, జల్సాలు చేసి నష్టం వాటిల్లిన క్రమంలో బ్యాంకులకు ఎగనామం పెట్టి పరారయ్యాడు. ఇది ఒక రకమైన మోసం. కానీ నీరవ్ మోదీకి అసలు పెట్టుబడే లేదు. ఇతర దేశాల్లో వ్యాపారం చేసే వ్యాపారస్తుల కోసం ఇక్కడి బ్యాంకులు సమకూర్చే లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ అనే అంశాన్ని ఆయుధంగా చేసుకొని, బ్యాంకింగ్‌రంగ రహస్య సంక్షిప్త సమాచార వ్యవస్థ (స్విఫ్ట్) రక్షణ కవచంగా మల్చుకొని పైసా పెట్టుబడి లేకుండా వ్యాపారం చేసి కోట్లు గడించాడు. 2011 నుంచి ఇదే తరహా తతంగం నడుస్తుంటే 2017లో ఆలస్యంగా నిద్రలేచిన బ్యాంకు యాజమాన్యం డిప్యూటీ మేనేజర్‌తో సహా 10 మంది ఇతర ఉద్యోగులను విధు ల నుంచి తప్పించింది. అంతకుముందే అసలు ఘనుడు దేశం దాటాడు. ఇప్పటికే అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన రెండో బ్యాంక్‌గా పంజాబ్ నేషనల్ బ్యాంక్ కష్టాలు ఎదు ర్కొంటున్నది. ప్రస్తుత నష్టం అంచనా 12 వేల కోట్ల రూపాయలు. మార్కెట్లో ఈ బ్యాంక్ షేర్ విలువ 10 శాతం తగ్గింది. బ్యాంకు అధికారులు చేసిన తప్పులకు బ్యాంకును నమ్మి పెట్టుబడి పెట్టిన మదుపర్లు నష్టపోవాల్సిన పరిస్థితి తలెత్తింది. తమ నగదును డిపాజిట్ చేసిన ఖాతాదారుల గుండెల్లో గుబులు మొదలైంది. సామాన్య రైతు రూ.10,000 కనీస వ్యవసాయానికి అప్పు అడిగితే చుట్టుపక్కల పది బ్యాంకుల నుంచి నిరభ్యంతర ఉత్తరాలు తెమ్మని, చివరిగా మొత్తం భూమిని తనా ఖా పెట్టుకొని మంజూరుచేస్తాయి. ఒక చిన్న వ్యాపారి చెక్‌బౌన్స్ అయితే పదిరకాల రుసు ములు విధించి, అపై సిబిల్ స్కోర్‌లో కోతలు పెట్టి మళ్లా అప్పు పుట్టడానికి ఆస్కారం లేకుండా చేస్తాయి. మధ్య తరగతి ప్రజలు కనీస నిల్వలు నిర్వహించలేదని ప్రతి నెలా లక్షలు దండుకుంటాయి బ్యాంకులు. ఈ తరహా ఫైన్ల రూపంలో ఒక్క ఎస్‌బీఐ బ్యాంకే 2016-17 ఆర్థిక సంవత్సరానికి తమ ఖాతాదారుల నుంచి అక్షరాల 17,000 కోట్ల రూపాయలు రాబట్టింది. ఇదే బ్యాంకు విజయ్‌మాల్యాకు 1200 కోట్ల రూపాయల అప్పును మాఫీచేసింది. కాకులను కొట్టి గద్దలకు పెట్టడం అంటే ఇదేనేమో. ఇలాంటి బ్యాంకులు కార్పొరేట్ల చేతుల్లో ఎలా మోసపోతున్నాయి? గ్యారంటీలు లేకుండా అప్పులు ఎందుకిస్తున్నాయి?



ఎందుకు నిరర్థక ఆస్తులను మూటకట్టుకుంటున్నాయి? చివరగా వీటినన్నింటిని జనం సొమ్ముతో ఎందుకు రద్దుచేస్తున్నాయి. ఇలాంటి ప్రశ్నలకు సమాధానం దొరుకాలంటే భారత బ్యాంకింగ్‌రంగ వ్యవస్థ తీరుతెన్నులను పరిశీలించాలి. 1969లో 14 బ్యాంకులను జాతీయం చేసిన ముఖ్య ఉద్దేశం వ్యవసాయానికి అధికంగా పరపతిని అందుబాటులోకి తేవటం. 1990 ఆర్థిక సంస్కరణ ల దరిమిలా పరపతి కూర్పు క్రమంగా వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగానికి మళ్ళింది. అది మొదలు నేటివరకు చిన్నాచితకా వ్యాపారులకు, చెమటోడ్చే రైతులకు బ్యాంకుల వద ఛీత్కారాలు తప్పట్లేవు. బ్యాంకర్ల చూపంతా బడా కార్పొరేట్ సూట్(కేస్)ల వైపే. దేశంలో కేవలం పదిమంది కార్పొరేట్లకు ఇచ్చిన అప్పుతో 6 లక్షల మంది రైతులకు తలా లక్ష రూపాయలు అప్పుగా ఇవ్వొచ్చంటే కార్పోరేట్ కంపెనీలకు బ్యాంకులు ఏ తరహాలో దాసోహమయ్యాయో చెప్పవచ్చు. బ్యాంకుకు నష్టం వాటిల్లితే ఉద్యోగులకు పోయేదేముంది. ప్రభుత్వం ఎప్పటికైనా మూలధన పెట్టుబడి బీమా రూపంలో నిధులు సమకూరుస్తుందన్న ధీమా. అంతకూ కాకపోతే ఖాతాదారుల డిపాజిట్‌లకు కొర్రి విధించవచ్చన్న ధైర్యం. 1990 దశకం మొదట్లో 200 బిలియన్ రూపాయలు బెయిల్ అవుట్‌ను బ్యాంకులు పొందాయి. ఆ తర్వాత సం వత్సరాల్లో సంభవించిన ఆర్థికమాంద్యం కారణంగా మరో 586 బిలియన్ రూపాయలను బెయిలవుట్ రూపంలో పొందాయి. ఇది జాతి సంపద కాదా? ప్రజలు చెల్లించిన పన్నుల్లో నుంచి వచ్చింది కాదా? అంటే ప్రభుత్వాలే అధికారికంగా ప్రజల నుంచి పన్నులరూపంలో వసూలుచేసి బ్యాంకుల రూపం లో కార్పోరేట్లకు కట్టబెడుతున్నాయనేది నగ్నసత్యం. వీటన్నింటిని నియంత్రించాల్సిన అత్యున్నత బ్యాంక్ ఏం చేస్తున్నట్టు. మొత్తం ఉదంతంలో ఆర్‌బీఐ పాత్ర లేకపోలేదు. ఒక జాతీయ ఆంగ్ల దినపత్రిక రుణమాఫీలు, బెయిలవుట్ ప్యాకేజీలపై ఆర్‌బీఐని సమాచారం కోరగా ఆ సమాచార సంకలనం ఇంకా రాలేదని తప్పించుకున్నది. జాతీయ బ్యాంకుల నుంచి భారీ అప్పులను ఎగవేసినవారి, ఎగవేసిన సొమ్ము వివరాలను సమర్పించాలని, ఒక ప్రజాహిత వ్యాజ్యం ఆధారంగా, సుప్రీంకోర్టు రిజర్వు బ్యాంక్‌ను ఆదేశించింది.

అందుకు సమాధానంగా రిజర్వ్ బ్యాంక్ రూ. 500 కోట్లు ఆపై చిలుకు అప్పులను తీసుకొని ఎగ్గొట్టిన వాళ్ల పేర్లు, సొమ్ముతో సహా సుప్రీంకోర్టుకు ఒక జాబితాను సమర్పిస్తూ, వాళ్ల పేర్లను రహస్యంగానే ఉంచమని కోరింది. ఎందుకంటే వ్యాపార లావాదేవీలు దెబ్బతింటాయని, వాళ్ల భవిష్యత్ వ్యాపారం పై, రుణాల చెల్లింపులపై తీవ్ర ప్రభావం ఉండగలద ని బ్యాంక్ వాపోయింది. అంటే దేశ అత్యున్నత బ్యాంక్ ఎవరి పక్షం వహించింది? ప్రజా ధన సంరక్షణ వైపా? బ్యాంకుల సంక్షేమం వైపా లేక కార్పొరే ట్ దిగ్గజాల సౌఖ్యం వైపా? అంతేగాక అప్పులను సకాలంలో పొందలేని పెట్టుబడిదారుడు వాటిని సత్వరం ఉపయోగించుకోలేక పోవచ్చని, కొందరికి మేనేజ్‌మెంట్ విషయ పరిజ్ఞానం కూడా కొరవడి ఉండవచ్చునని, మరికొందరు ఎంతమంచిగా వ్యాపారం చేసినా ఉత్పత్తిని పెంచినా అనుకోని పరిస్థితులు ఎదురై నష్టం వాటిల్లి ఉండవచ్చునని రిజర్వ్ బ్యాంకు డిఫాల్టర్స్‌కు వంతపాడుతూ సుప్రీంకోర్టును ప్రాధేయపడే రీతిలో తన అఫిడవిట్‌ను సమర్పించింది.

బుద్ధుడు సందేశాలు



సమరంలో అసూయాద్వేషాలు ఉండకూడదు

తథాగతుడు బోధించే ధర్మం ఏమంటే - అహంకారం కల్పించే మాయాజాలం నుంచి విముక్తిని పొందండి, అంతరంగాన్ని పరిశుద్ధం చేసుకోండి; సుఖాల కోసం వెంపరలాడవద్దు; ధర్మబద్ధంగా జీవించండి. ఇది ప్రతి మానవుని కర్తవ్యం. మనుష్యులు ఏది చేసినా - కళాకారులుగా, వ్యాపారులుగా, రాజ్యాధికారులుగా ప్రపంచంతో సంబంధం పెట్టుకొన్నా సరే, లేక ప్రపంచాన్ని త్యజించి, ధ్యానంలో ధర్మసాధనలో, జీవితం గడిపినా సరే, మీ హృదయాన్ని సంపూర్ణంగా ఆ పనికి అంకితం చేయండి. కౌశలంతోను, ఉత్సాహంతోను కర్తవ్యాన్ని నెరవేర్చండి. నీళ్ళలో పుట్టి పెరిగినా పద్మానికి నీరెలా అంటదో అలా జీవిత సమరంలో అసూయా ద్వేషాలు అంటకుండా జీవించాలి. స్వార్థపూరితమైన జీవితం కాక, సత్య ధర్మాల బాటలో జీవిస్తే శాంతి, సుఖం, ఆనందం తప్పక లభ్యమవుతాయి."

బుద్ధ భగవానుని ఉపదేశామృతాన్ని ఆస్వాదించి అనాథ పిండకుని మనస్సు ఆనందంతో పొంగి పోయింది. "ప్రభో! కోసల రాజధాని శ్రావస్తిలో నేను నివసిస్తున్నాను. శాంతి సౌభాగ్యాలకు నిలయమైన కోసల రాజ్యాన్ని ప్రసేనజిత్తు పాలిస్తున్నాడు. అతని పేరు ప్రతిష్ఠలు దేశ విదేశాలలో వ్యాప్తి చెందాయి. అక్కడ ఒక విహారాన్ని స్థాపించాలని నా సంకల్పం. బౌద్ధ సంఘానికి దాన్ని అర్పిస్తాను. మీరు ఆమోదించాలని నా ప్రార్థన." అన్నాడు. దాత మనోభావాన్ని, ఉదార స్వభావాన్ని, పరోపకార బుద్ధిని గ్రహించి బుద్ధుడు తన సమ్మతిని తెలుపుతూ ఇలా అన్నాడు. "ఉదారంగా దానధర్మాలు చేసేవాడిని అందరూ ప్రేమిస్తారు. అతని స్నేహాన్ని అత్యంత విలువైన బహుమతిగా పరిగణిస్తారు. అలాంటి వదాన్యుడు పరిపూర్ణ శాంతుడై ఆనందంతో మరణిస్తాడు. పశ్చాత్తాపంతో బాధపడడు. తాను చేసిన పుణ్య కార్యాల ఫలాల్ని అనుభవిస్తాడు. "ఈ విషయం అర్థం చేసుకొనడం కష్టమేగాని, మన ఆహారాన్ని ఇతరులకు దానం చేయడం వలన మన శక్తి మరింత పెరుగుతుంది. వస్త్రాలను ఇతరులకు ఇవ్వడం వలన మన అందం అధికమవుతుంది. సత్యం, ధర్మం నిలిచివుండే నివాసాలను దానం చేయడం వలన మనకు మహా భాగ్యం లభిస్తుంది. దానధర్మాలకు సరియైన సమయం, క్రమమైన పద్ధతి ఉంటుంది. వీరుడు యుద్ధరంగానికి వెళ్ళడానికి సన్నద్ధమైనట్లు దాత ధర్మానికి సిద్ధం కావాలి. ప్రేమతో, కరుణతో, పూజ్య భావంతో దానం చేయాలి. ఈర్ష్యాద్వేషాలను, కోపాన్ని పారద్రోలాలి. దాన ధర్మాలు చేసే దాత ముక్తికి మార్గం కనుగొన్న వాడవుతాడు. ఒక మొక్కను నాటితే అది పెరిగి పెద్దదై నీడనిస్తుంది.

దిన ఫలాలు

సోమవారం -19-2-2018

మేషం: సన్నిహితులతో కలిసి చేపట్టిన పనులు సమీక్షిస్తారు. పెద్దల సలహాను పాటించి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. ఉద్యోగస్తులకు, వ్యాపారులకు విశ్రాంతి లభిస్తుంది.

వృషభం: సతీసమేతంగా ఒక పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. మీ కుటుంబానికి మీరు అవసరం కనుక వ్యసనాలకు దూరంగా ఉండండి.

మిథునం: మీ బంధువులను సహాయం అర్థించే బదులు మీరే ప్రత్యామ్నాయం చూసుకోవడం ఉత్తమం. పొగడ్తలు, మొహమ్మాటాలకు దూరంగా ఉండాలి.

కర్కాటకం: విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. పండ్లు, పూలు, కొబ్బరి, కూర గాయల వ్యాపారస్తులకు లాభదాయకం.

సింహం: ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టతరమవుతుంది. ఎవరినీ అతిగా విశ్వసించడం మంచిదికాదు.

కన్య: గతంలో నిలిపివేసి వ్యాపారాలు, పనులు పునః ప్రారంభించడానికి చేయు యత్నాలు కలిసివస్తాయి. విద్యార్థినులకు ధ్యేయం పట్ల ఉత్సాహం, ఏకాగ్రత ఏర్పడతాయి.

తుల: ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి.

వృశ్చికం: రాజకీయ, కళారంగాల వారికి సన్మానాలు జరుగుతాయి. నిరుద్యోగులు గడిచిన కాలం గురించి ఆలోచిస్తూ కాలం వృధా చేయకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

ధనస్సు: కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకం. కొన్ని సమస్యలు చిన్నవే అయినా మనశ్శాంతిని దూరం చేస్తాయి. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి.

మకరం: వైద్య శిబిరంలోని వారు తరచూ ఒత్తిడులకు గురవుతారు. మీ సంతానం కోసం ధనం బాగా వెచ్చిస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభం: ఆర్థికంగా ఎదగడానికి మీరు చేసే యత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. సన్నిహితులతో కలిసివిందు వినోదాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందటంతో మీలో పలు ఆలోచనలు చోటుచేసుకుంటాయి.

మీనం: విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుంది. స్థిరాస్తి విషయంలో కుటుంబ సభ్యులతో చర్చిస్తారు. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు.

ఆరోగ్యం



అధిక బరువును తగ్గించే పసుపు, నిమ్మరసం

వంటింట్లో మనం నిత్యం ఉపయోగించే పదార్థం పసుపు. దీంట్లో అనేక రకాల ఔషధ గుణాలు ఉన్నాయి. పసుపును నిత్యం తీసుకోవడం వల్ల మనకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అదేవిధంగా నిమ్మకాయలను కూడా మనం తరచూ వాడుతూనే ఉంటాం. వాటిలోనూ అద్భుతమైన గుణాలే ఉన్నాయి. అయితే పసుపు, నిమ్మరసంలను ఉపయోగించి తయారు చేసే ఈ మిశ్రమాన్ని రోజూ తాగడం వల్ల మనకు మరింత లాభం ఉంటుంది. ఆ మిశ్రమాన్ని ఎలా తయారు చేయాలో కింద తెలుసుకుందాం. 1/4 టీస్పూన్ పసుపు, 1 కప్పు గోరు వెచ్చని నీరు, కొద్దిగా నిమ్మరసం, 1/8 టీస్పూన్ తేనె, చిటికెడు దాల్చిన చెక్క పొడిలను తీసుకోవాలి. గోరు వెచ్చని నీటిలో ఆ పదార్థాలన్నింటినీ వేసి బాగా కలియబెడుతూ తాగాలి. అయితే ఈ మిశ్రమాన్ని ఉదయం పరగడుపున తీసుకోవాలి. దీంతో కింద చెప్పిన లాభాలు కలుగుతాయి. పైన చెప్పిన పసుపు, నిమ్మరసం మిశ్రమాన్ని తాగడం వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ ఉన్న వారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఈ మిశ్రమం బాగా ఉపయోగపడుతుంది. శరీరంలోని విష పదార్థాలు కూడా బయటికి పోతాయి. వృద్ధాప్యం కారణంగా ముఖంపై వచ్చే ముడతలు తగ్గుతాయి. నొప్పులు, వాపులు తగ్గి పోతాయి. మలబద్ధకం తొలగిపోతుంది. శక్తి బాగా వస్తుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ క్రియ బాగా జరుగుతుంది. శరీర రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమ స్యలు తొలగిపోతాయి.

చరిత్రలో ఫిబ్రవరి 19



1473 : సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన నికోలస్ కోపర్నికస్ జననం.

1564 : భౌతిక శాస్త్రవేత్త, గణితజ్ఞుడు, ఖగోళిక శాస్త్రజ్ఞుడు మరియు తత్వవేత్త గెలీలియో గెలీలి జననం.(మ.1642)

1630 : ఛత్రపతి శివాజీ జననం.(మ.1680)

1905 : ప్రముఖ సినిమా రచయిత వెంపటి సదాశివబ్రహ్మం జననం.

1915 : భారత స్వాతంత్ర్య సమర యోధుడు గోపాలకృష్ణ గోఖలే మరణం.

1930 : ప్రముఖ దర్శకుడు, కళాతపస్వి కె. విశ్వనాథ్ జననం.

1941 : కవి మరియు శాసన పరిశోధకులు జయంతి రామయ్య పంతులు మరణం.

1956 : ఆచార్య నరేంద్ర దేవ్ మరణం.

1965 : గుజరాత్ యొక్క రెండవ ముఖ్యమంత్రి బల్వంతరాయ్ మెహతా జననం.

ఛత్రపతి శివాజీగా ఖ్యాతి పొందిన శివాజీ రాజే భోంస్లే (ఫిబ్రవరి 19, 1627 - ఏప్రిల్ 3, 1680) పశ్చిమ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించాడు. శివాజీ తండ్రి అయిన షాహాజీ నిజాంషాహీల ప్రతినిధిగా ఉంటూ మొఘల్ రాజులను వ్యతిరేకిస్తూ యుద్ధాల్లో పాల్గొనేవాడు. నిజాంషాహీల పైన షాజహాన్ దండయాత్ర చేసినపుడు షాహాజీ సైనికులను బలోపేతం చేయడంలో కీలక పాత్ర వహించాడు. తన ఆదేశాలను ధిక్కరించినందుకు లఖూజీ జాదవ్‌రావ్ అనే మరాఠా యోధుణ్ణి నిజాంషాహీ ప్రభువు హత్య చేయించాడు. ఇది నచ్చని షాహాజీ నిజాంషాహీ ప్రభువు పైన తిరుగుబాటు బావుటా ఎగురవేసి స్వతంత్ర మరాఠా సామ్రాజ్యానికి నాంది పలికాడు. షాహాజీ పూణేలో తన జాగీరు వ్యవహారాలను తన భార్యకు అప్పగించి యువకుడయిన శివాజీకి రాజనీతి వ్యవహారాలు నేర్పడానికి కొందరు ముఖ్య అనుచరులతో కలసి ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి తాను బెంగుళూరు జాగీరుకు వెళ్ళాడు. శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమి పైన, ప్రజల పైన ప్రేమ కలుగునట్లు విద్యాబుద్ధులు నేర్పింది. చిన్నప్పటినుండి భారత రామాయణ బలి చక్రవర్తి గాథలు చెప్పి వీర లక్షణాలు మొలకింప చేసింది. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లివద్దనే నేర్చుకున్నాడు. తన తండ్రి పొందిన పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో శివాజీ యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడయ్యాడు.

శ్రీవేంకటేశ్వర వైభవము

ఓ తపోధనా! తమరాకను తెలియని నా అపరాధమును క్షమింపుము. నన్ను, నా లోకమును, తీర్థములకు తీర్థమగు తమ పాదోదకముచేత పవి త్రమును చేయుము అనియు కోరెను. తమ పాద స్పర్శముచే పవిత్రమైన నా వక్షస్థలమునందు లక్ష్మి అనపాయినిగా ఉండగలదు. ఇటుల మధు రాతిమధురములగు సాంత్వన వచనములను పలుకగా పరితృప్తుడైన భృగుమహర్షి భక్తి అతిశయింప ఆనందబాష్పములను వెలిబుచ్చుచు మిన్నకుండెను. పిమ్మట భృగుమహర్షి సరస్వతీ నదీ తీరమునకువచ్చి మహార్షుల కందరకు స్వానుభూత విషయములను దెలియజేసెను. బ్రహ్మవాదులగు నా మహర్షులెల్లరు ముక్తసంశయులై, శ్రీ మహావిష్ణువు నిస్సమాభ్యధిక మగు పరతత్త్వము అని నిశ్చయమును చేసిరి. పద్మపురాణము ఉత్తర ఖండము అరువదియవ అధ్యాయము? ఈ విషయమునే విశేషములతో చెప్పుచూ శ్రీ మహావిష్ణువుయందు పరత్వమును, పర త్వానుకూలవులగు కల్యాణ గుణములను పేర్కొనుచున్నది. భవిష్యోత్తర పురాణము, వేంకటాచలమాహాత్మ్య ప్రతిపాదన పరమగు ద్వితీయాధ్యాయము - ఈ విషయమునందే 'కో వా భుంక్తే యజ్ఞ ఫలం' (యజ్ఞఫలమును అనుభవించువాడెవ్వడు " కస్య వార్చ్యతే" (ఎవరికి అర్పించబడుచున్నది) "కో వా ధ్యేయః (ధ్యానగమ్యుడెవ్వడు) అని వితర్కములుకలవారలై మహర్షులు పరతత్త్వ పరీక్షకు భృగుమహర్షిని పంపిరి. వెళ్లి వచ్చి భృగు మహర్షి తత్త్వమును తెలియజేయ మహర్షులు ముక్త సంశయులై శ్రీ మహా విష్ణువు పరతత్త్వమని నిశ్చయించుకుని, శ్రీ మహావిష్ణువునకే మఖార్పణమును చేసిరని చెప్పుచున్నది.

భృగుమహర్షి పరతత్త్వ నిర్ణయమునకై వచ్చి వెళ్ళిన తరువాత లక్ష్మీదేవి ఏకాన్తమున శ్రీ మహావిష్ణువుతో ఓ దేవదేవా! నా నివాస స్థలమగు వక్ష స్థలమును బ్రాహ్మణుడు తన్నగా మీరు సహించి నన్ను అనాదరణమును చేసితిరి అని ప్రణయ కలహమును బూని నేను భూలోకమునకు వెళ్లుచున్నాను అని ఒకవ్యాజమును కల్పించుకుని వెళ్లిపోయెను. అంత మహావిష్ణువు విస్మయము, అనురాగము, వ్యసనము

లక్ష్మీపతిత్వము స్వరూప నిరూపక ధర్మం



ఉపర్యు పరిస్థానములనా క్రమించి లక్ష్మాన్వేషణార్థమై పరమానందస్థానమగు వైకుంఠమునువదిలి శ్రీ వేంకటాచలమునకు వేంచేసెను అని విశేషములను కూడా చెప్పుచున్నది. పద్మపురాణము 34వ అధ్యాయము - శ్రీ స్వామివారు లక్ష్మీప్రాప్తికై శుకపురమునందలి పద్మసరోవర తీరమున చాలాకాలము తపస్సును చేసెను. అంత లక్ష్మీదేవి ప్రణయకలహమును వదులుకొని ఆ పద్మసరో వరమున ప్రాదుర్భవించి బ్రహ్మాది దేవతలందరు చూచుచుండ చిరునగవుతో కల్హారమాలను శ్రీ స్వామివారి కంఠమున వైచి వక్షః పీఠమునలంకరించెను. వెంటనే శ్రీ స్వామివారు ఖగరాజు నధిష్ఠించి భుజగరాజు గిరి (శేషాద్రి)కి వేంచేసి స్వామి పుష్కరిణీ తీరమున లక్ష్మీదేవితో ఆనందము ననుభవించుచుండెను అని చెప్పుచున్నది. పంచకాల పరాయణులగు అస్మదాచార్యులవారు ఒక దిన మున తమ స్వాధ్యాయ కాలమునందు సంప్రదాయద్ధమగు నొక ఐతిహ్యము ననుగ్రహించిరి. పూర్వమొకప్పుడు పరతత్త్వ నిశ్చయార్థమగు దేవసభలో చతుర్వేద శ్రూయమాణమై పరతత్త్వ ప్రతిపాదకమై వేదము లయందగ్రస్థానము నలంకరించిన పురుషసూక్తము, జగత్ప్రభువగు విరాట్పురుషుని ధర్మములను ప్రతిపాదించుచుండ ప్రముఖులైన బ్రహ్మరుద్రాది దేవతలు ఈ జగత్ప్రభు ధర్మములు తమకును కలవు, లేకున్న సంపాదింపనగును, అని మనస్సులలో ఆలోచనపడుచూ జగత్ప్రభువును కావచ్చును -అని ఉత్సాహముతో నుండిరి. వీరందరు ఇటులుండగా "హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ" అను ఉత్తరానువాక వచనము ఆ జగత్ప్రభువగు విరాట్పురుషునకు లక్ష్మీపతిత్వము స్వరూప నిరూపక ధర్మము అని స్పష్టముగా, చెప్పుటతోడనే బ్రహ్మ రుద్రాది దేవతలు మనస్సులలో కలుగుచున్న జగత్ప్రభుత్వాలో చన ములను, ఉత్సాహములను వదులుకొని మిన్నకుండిరి. మహావిష్ణువు లక్ష్మీపతియగుటచే జగత్ప్రభువై పరతత్త్వమై ప్రకాశించుచుండెను. ఉత్తరానువాకము పరత్వమును లక్ష్మీపతిత్వముచే నిరూపించుచున్న విషయమును పరతత్త్వ వేత్త యగు శ్రీ పరాశర భట్టరువారు: " అధిజగా పుత్తరశ్చానువాకః" అను శ్రీసూక్తిచే తెలియజేయుచున్నారు. పెద్దలు, పురాణములు, వేదములు ఇటుల వాకొనుచున్నను దేవతాం తరోపాసకులగు వారిలో కొందరి భావములను, సంశయములను కని పెట్టి, విజ్ఞాన సంపన్నులై దూర దర్శనులగు మన పూర్వులు శ్రీ వేంకటేశ్వరస్వామివారికి శ్రీ లక్ష్మీ అమ్మవారికి అభి షేకము ఏకాన్తముగా చేయతగినదైయున్నను, అట్లుచేయక, అందరి యొక్క సమక్షమున ప్రత్యక్షముగా అభి షేకమును యేర్పాటుచేసియున్నారు.

మానవత్వం పరిమళించిన వేళ..

ఎన్‌ఏడీ, న్యూస్‌లీడర్: గత పదేళ్లుగా భిక్షాటన చేసుకుంటున్న ఓ యాచకునికి స్థానికులు దహన సంస్కారాలను చేసి స్థానికుల మానవత్వాన్ని చాటి చెప్పుకున్నారు. స్థానిక వివరాల ప్రకారం ఎన్ఏడి కొత్తరోడ్డు జంక్షన్ బస్టాండ్‌లో గత పదేళ్లుగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటున్న రమణ (50) ఆయన అనారోగ్యం కారణంగా ఆదివారం ఉదయం బస్సు షెల్టర్‌లో మరణించాడు. స్థానికులు సహాయంతో దహన సంస్కరము చేసారు. ఈ దహన సంస్కార కార్యక్రమంలో ఆర్టీసీ ఏడీ ఎడిసి ఆదారి నాగేశ్వరరావు, ప్రముఖ సంఘ సంస్కర్త భూషణం మాస్టర్, స్థానికులు రిక్షాపుల్లర్ ట్రైసన్ ఆటో డ్రైవర్లు ఉన్నారు.

19 దేవాలయాలకి
విగ్రహాల పంపిణీ



ఎలమంచిలి, న్యూస్‌లీడర్: దేవాలయాలు నిర్మాణానికి ఉత్సాహం చూపిస్తున్న దళితవాసులు పాకాల త్రినాథ్ గిరిజన (ఎస్టీ) దళిత (ఎస్టీ) మత్స్యకార గ్రామాల్లో తిరుమల తిరుపతి దేవస్థానాలు దేవదాయ ధర్మదాయశాఖ ఆర్థిక సహకారంతో హిందూ ధర్మ పరిరక్షణ (ట్రస్ట్) సహకారంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న నూతన దేవాలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానాలు ద్వారా వచ్చిన ప్రతిష్ఠ విగ్రహాలను జిల్లాలో 19 దేవాలయాకు ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పాకాల త్రినాథ్ ఆ దేవస్థానాల కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా త్రినాథ్ మాట్లాడుతూ దళితకాలనీల్లో సంఘాలుగా ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ చేసి ఆ సంఘం పేరునే అకౌంట్ ప్రారంభించి ఐదు లక్షలు నిధులు టీటీడీ ద్వారా వేయటం జరుగుతుందని ఈ కాలనీవాసులు ఐక్యతగా శ్రమదానంతో ఒక సొంత ఇంటిలా ఈ దేవాలయాలు నిర్మాణం బాధ్యతగా చేసుకోవటం చాలా ఆనందంగా ఉందని ప్రతిష్ఠ కార్యక్రమానికి వారే ఏర్పాటు చేసుకొని ప్రతి ఇంటికి బంధువులను పిలుచుకొని ఒక పండగలా జరుపుకోనున్నారన్నారు. ఈ జిల్లాలో 60 దేవాలయాలు నిర్మాణం పూర్తవుతున్నాయని దీనిలో గిరిజన దేవాలయాలకు పాడేరు డివిజన్‌లో 11, అనకాపల్లి డివిజన్‌లో ఎనిమిది దేవాలయాలకు ఈ విగ్రహాలు అందజేశామన్నారు. ఈ నెల 21 నుంచి 28 వరకు ప్రతిష్ఠా కార్యక్రమాలు జిల్లాలో జరుగుతున్నాయని దీనికి స్వామిజీలు హాజరుకానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్లానింగ్ అధికారి రామ్‌ప్రసాద్, ఎస్ఎస్ఎఫ్ డైరెక్టర్ వీరవల్లి సుధాకర్, డివిజన్ కన్వీనర్ పోతు రంగారావు, కో-కన్వీనర్ దారకొండ మాస్టార్, ఉత్తరాంధ్ర మండల కన్వీనర్ సత్యారావు, ఉత్తరాంధ్ర ధర్మప్రచారక్ నర్సింహచార్యులు, కిల్లో గంగాధర్, అదారి గంగాధర్, కమిటీ వారు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: తాను సినీ నటుడుగా ఉభయ రాష్ట్రాల్లోను ఎన్నో విద్యాలయాల కార్యక్రమాలకు వెళ్లానని ఇలా ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉన్నత చదువులకు ఉపయోగపడేలా ఇంత పెద్ద మొత్తంలో నగదు అందించడం ఇక్కడే చూస్తున్నానని సినీనటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టణంలోని రావుగోపాలరావు కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రశాంతినికేతన్ పాఠశాల 27వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో పది పాయింట్లు సాధించిన పది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున పది మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులకు ఎన్నో అవకాశాలున్నాయని వాటిని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. తన తండ్రి కూడా పాఠశాల ఉపాధ్యాయుడేనని ఎంతో మంది ప్రముఖులను తయారు చేశారని ఆయన పేర్కొన్నారు. తనకు అనకాపల్లి ఎంతో మంది అభిమానులున్నారని, అనకాపల్లి అంటే తనకెంతో మిక్కిలి అభిమానమని ఆయన అన్నారు. తన అభిమానులు రాజేంద్రప్రసాద్ చారిటబుల్ ట్రస్టు పెట్టి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని గుర్తు చేశారు. ప్రశాంతినికేతన్ కరస్పాండెంట్ శ్రీను, చంద్రశేఖర్‌లు విద్యార్థులపై చూపిన అభిమానం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇలాంటి మంచి మనసున్న వాళ్లు సమాజంలో కొద్దిమంది మాత్రమే ఉంటారన్నారు. నేను చేసిన ప్రతి సినిమా సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇచ్చిందేనన్నారు. విద్యార్థులు విద్యనభ్యసించేటప్పటి నుంచి ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో చదివి ముందుకు సాగాలన్నారు. ఎంతో కష్టపడి రాత్రి పగలు శ్రమించి పదికి పది గ్రేడు పాయింట్లు సాధించిన చిన్నారులను సన్మానించడం తనకెంతో గొప్పగా ఉందన్నారు. తాను ఇంజనీరింగ్ విద్యలో మొదటిస్థానంలో ఉత్తీర్ణత పొంది సినిమా రంగానికి వెళ్లానన్నారు. అంతేకాకుండా ప్రశాంతినికేతన్ స్కూల్‌లో 22 ఏళ్లగా పనిచేస్తున్న ఒక ఆయాను కన్నతల్లి వలే ఈ కార్యక్రమంలో సత్కరించాలని సంకల్పించిన స్కూల్ యాజమాన్యానికి మరోసారి తన ధన్యవాదాలని తెలిపారు. అనకాపల్లి పట్టణ కళాకారులకు పుట్టినిల్లు లాంటిదని సినీనటుడు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ స్వర్గీయ దొడ్డి అప్పారావు మాస్టారు ఆశయ సాధనకు అనుగుణంగా ఆయన కుమారులు ప్రశాంతినికేతన్ పాఠశాలను నిర్వహిస్తున్నారన్నారు. విలక్షణ నటుడు రాజేంద్రప్రసాద్ కళలకు పుట్టినిల్లు అయిన అనకాపల్లికి రావడంఅ ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌ల తర్వాత సమర్థవంతంగా నటించగలిగే శక్తి గల నటుడు రాజేంద్రప్రసాద్ అని అన్నారు. 250 సినిమాల్లో వివిధ పాత్రల్లో ప్రజలను మెప్పించి చేయగలిగిన ఘనత కూడా ఆయనదేనని అన్నారు. కెనరా తెలుగు అసోసియేషన్ వారు రాజేంద్రప్రసాద్‌కు నటకిరీటి బిరుదును ఇచ్చి సత్కరించారన్నారు. రాజేంద్రప్రసాద్ సినిమా వచ్చిందంటే కుటుంబమంతా కలిసి చూసేవాళ్లమని ప్రస్తుతం ఆ పరిస్థితులు సినిమా రంగంలో లేదన్నారు. జీవితాంతం ఉత్తమ నటుడు, కళాకారుడుగా నటించాలని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఏ రంగంలో రాణిస్తారో గుర్తించి ప్రోత్సహించాలన్నారు. కానీ తాను ఇంటర్‌లో తప్పానని తనకు నచ్చిన సబ్జెక్టును డిగ్రీలో తీసుకొని యూనివర్సిటీలో ప్రథమస్థానంలో నిలిచానన్నారు. వినియోగదారుల ఫోరం జిల్లాజడ్జి సీవీ సూర్యభాస్కరం మాట్లాడుతూ ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహించేలా పాఠశాల యాజమాన్యం చూపుతున్న చొరవను కొనియాడారు. సమావేశంలో ప్రపంచ గవర మహాసభల అధ్యక్షుడు, చార్టర్డ్ అకౌంటెంట్ ఏవీ రమణ, డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్, కన్స్యూమర్స్ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు వికాస్‌పాండే, మాజీ కౌన్సిలర్ పాలమరశెట్టి మురళీకృష్ణ, ప్రధానోపాధ్యాయులు విలియమ్ మేరియో, ఐవీ రాధిక, హెల్ప్‌లైన్ ఛారిటీస్ అధ్యక్షుడు బొడ్డేడ ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు చెక్కు అందజేస్తున్న దృశ్యం



సినీనటుడు రాజేంద్రప్రసాద్‌ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సినీనటుడు రాజేంద్రప్రసాద్

ఉక్కు నిర్వాసితులకు శాశ్వత పరిష్కారం చూపాలి



ఉక్కు ప్రాంగణంలో ఆందోళన చేపడుతున్న నిర్వాసితులు

గాజువాక : న్యూస్‌లీడర్

విశాఖ ఉక్కు కర్మాగారానికి తమ విలువైన భూములు ఇచ్చినందుకు తమకు ఉక్కు యాజమాన్యం చుక్కలు చూపిస్తుందని ఉక్కు నిర్వాసితుల సంఘం ప్రతినిదులు ఆందోళన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణం చేపట్టిన రోజు 36వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉక్కు ప్రధాన ద్వారం వద్ద విశాఖ ఉక్కు నిర్వాసితులు ఐక్య సంఘం ఆద్వర్యంలో నల్ల జెండాలతో నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువైన తమ భూములు విశాఖ ఉక్కు కర్మాగారం నిమిత్తం ఇవ్వడం జరిగిందని తెలిపారు. తమకు ఆర్‌కార్డులు మంజూరు చేసి ఉద్యోగాలు ఇస్తామని ఉక్కు యాజమాన్యం తెలిపిందని అన్నారు. దాదాపు 30 ఏళ్ళ దాటుతున్నా నిర్వాసితులు నిరుపేదలుగా ఉన్నారని తెలిపారు. ఉక్కులో ఉద్యోగం రాక పోగా విలువైన భూములు పోగొట్టుకొని నిరుపేదలుగా మిగిలారని తెలిపారు. తమకు ఉక్కులో ఉద్యోగమైనా ఇవ్వండి లేదా ఆర్ కార్డు దారులకు 50 లక్షల రూపాయలు అయినా ఇవ్వమని డిమెండ్ చేసారు. అలాకాని పక్షంలో ఉక్కులో ఖాళీగా ఉన్న తమ భూములు తమకు ఇవ్వాలని డిమెండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉక్కు నిర్వాసితుల ఐక్యవేదిక ప్రతినిధులు, నిర్వాసితులు పాల్గోన్నారు.

విద్యార్థుల భవితవ్యానికి చలపతి పునాది: ఎమ్మెల్యే పల్లా

గాజువాక : న్యూస్‌లీడర్

విలువలతో కూడిన విద్యను అందించడంలో గాజువాక చలపతి పాఠశాల ముందువరుసలో ఉందని స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శనివారం చలపతి పాఠశాల ఆద్వర్యంలో ఆదర్శ ప్రాంగణంలో కలర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గోని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్య అతీ ప్రధానమైన వనరు అని తెలిపారు. విద్యఉన్న ప్రతీ వ్యక్తి ఉన్నత శిఖరాలను చేరగలడని ఆయన తెలిపారు. ఉన్నత విలువలతో విద్యను అందిస్తున్న చలపతి పాఠశాల చైర్మన్ బాలరెడ్డిని ఆయన అభినందించారు. గాజువాకలో ఉన్న పాఠశాలల్లో చలపతి పాఠశాల ఇప్పటికే ఉన్నత విలువలను పెంచిందని తెలిపారు. సమాజ శ్రేయస్సుకు మరింత కృషి చెయ్యాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. న్యూపోర్టు సిఐ జి సోమశేఖర్ మాట్లాడుతూ విశాఖ విద్యాహబ్‌గా తయారు కావాలని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న గాజువాకలో ఉన్నత విద్యను అందించేందుకు పాఠశాలలు ముందుకు రావాలని తెలిపారు. చలపతి పాఠశాల కలర్స్ డే సందర్భంగా విద్యార్థులు ప్రతిభను భయటకు తీసే కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. అనంతరంవిద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎ. బాలరెడ్డి, ఓక్స్ వేలీ పాఠశాల ప్రిన్సిపాల్, చలపతి పాఠశాల డిన్ గణేష్, ఉపాధ్యయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

'లవ్ యువర్ ఎగ్జామ్స్' సదస్సు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్థానిక పౌరగ్రంథాలయంలో "లవ్ యువర్ ఎగ్జామ్స్" పేరిట విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ ఎస్.సీతారామకృష్ణారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పరీక్షలకు ఎలా సంసిద్ధం కావాలి, సమయాన్ని ఎలా వినియోగించు కోవాలి, పరీక్ష ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, నేర్చుకున్న అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి వాటిని పరీక్షలో ఎలా వ్రాయాలి, వంటి అంశాలతో పాటు జ్ఞాపకశక్తిని పెంపొందించు కునేందుకు, కావాల్సిన చిట్కాలు, పరీక్ష సమయంలో పాటించాల్సిన ఆహారనియమాలు, పరీక్ష కేంద్రంలో చెయ్యాల్సిన పనులు గురించి పవర్ పాయింట్ ద్వారా వివరించారు. అంతే కాకుండా విద్యార్థులకు మోటివేషన్ కొరకు వివిధ విజేయతల కథలను చెప్పారు. ప్రతి వ్యక్తిలోను లక్ష్యం ఉండాలని ఆ లక్ష్యాన్ని సాధించడానికి తగిన తపన ఉండాలని దానికి తోడు నేను సాధించగలను అనే ఆత్మవిశ్వాసం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, అధ్యా పకులు, ప్రిన్స్‌పాల్స్ పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది ఎస్.ఎస్.వి. ప్రసాదరావు, కోరుకొండ రంగారావు, వేముల భాస్కరాచారి, జి.వి.త్రినాధ్, పెరేడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గోడపత్రిక ఆవిష్కరణ



మల్కాపురం, న్యూస్‌లీడర్: ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరణ వలన యువతకు ఉపాధి అవకాశాలు పోతాయని 48 వార్డు వెంకన్నపాలెం సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన గోడ అవిష్కరణ కార్యక్రమంలో సీపీఎం జోన్ సెక్రటరీ లక్ష్మణ్ మూర్తి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 19న జరుగునున్న బహిరంగ సభ జయప్రదం చెయాలన్నారు. సీఐటీయూ వార్డు అధ్యక్షుడు పెంటారావు మాట్లాడుతూ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, స్టీల్‌ప్లాంట్, బెల్, షిప్ యార్డు, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, తదితర ప్రభుత్వరంగ సంస్థలు బలహీనపరిచి చర్య చేపట్టిందని, దీనికి వ్యతిరేకంగా సీఐటీయూ జీవీఎంసి గాంధీ విగ్రహం వద్ద జరుగబోయే బహిరంగసభను జయప్రదం చేయాలని పెంటారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతే లక్ష్యం

ప్రజా మరుగుదొడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే గణబాబు

ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 42 వార్డ్ మర్రిపాలెం రైతు బజారు వద్ద ప్రజా మరుగుదొడ్లను పశ్చిమ నియోజవర్గం శాసనసభ్యుడు పి.గణబాబు గణబాబు ఆదివారం ప్రారంభించారు. హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి సహకారంతో, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి నిర్మించిన ఈ కార్యక్రంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వటానికి ఎవరికి వారే ముందుకు రావాలన్నారు. ఇది ఒక సామాజిక, వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రజల ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇది ఒక్కరోజుతో జరగదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ 4 జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏఎంహెచ్ఓ మురళీమోహన్, ఏఇ మణికుమార్, వార్డు టీడీపీ అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరరావు, కార్యదర్శి బలభద్రరాజు, నగర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు శరత్ చంద్రన్‌బాబు, సాంబశివరావు, కాలనీ అధ్యక్షుడు అనిల్‌కుమార్, సూర్యనారాయణ, జన్మభూమి కమిటీ సభ్యులు స్థానికులు మహిళలు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 40 వార్డ్ మర్రిపాలెం పరిది వద్ద సున్న ఎస్ .ఈ .రైల్వే ఎయిడెడ్ పాఠశాల చదుతున్న 10 వ తరగతి విద్యార్థులకు హెచ్‌పిసిఎల్ ఆధ్వర్యంలో "రీడ్ ఎక్సలెన్స్" స్టడీ మేటీరియల్‌ను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గున్న టీడీపీ నగర కార్యనిర్వాహక కార్యదర్శి పాలమర శెట్టి శ్రీనివాస రావు విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో పాల్గున్న హెచ్.పి.సి.ఎల్ అసిస్టెంట్ మేనేజర్ రమణ మాట్లడుతూ ఎంతోమంది అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో రీడ్ ఫర్ ఎక్సలెన్స్ అనే స్టడీ మేటీరియల్ రుపొందించడం జరిగిందన్నారు. విద్యార్థులు పరీక్షలలో ఉతీర్ణత సాధించేందుకు ఇ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముందు జివిఎంసి పాఠశాలల్లో పుస్తకాలు పంపిణీ చెయడం జరిగిందని మొదటి సారిగా ఎయిడెడ్ పాఠశాల కు అందిస్తున్నామన్నారు . అంతకముందు ఇండియన్ గోవర్ధన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ రావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లతో పాటుగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూకాంబిక జాతర రాట మహోత్సవం



తాకాశివీధి శ్రీ నూకాంబిక జాతర రాట దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలో తాకాశివీధి శ్రీ నూకాంబిక అమ్మవారి వచ్చే నెల 17వ తేదీ కొత్త అమావాస్య మహొత్సవం సందర్భంగా ఆదివారం ఆలయం వద్ద జాతర రాట మహోత్సవం ఘనంగా జరిగింది. నెల రోజులు పాటు జరిగే శ్రీ నూకాంబిక అమ్మవారి పండగ సందర్భంగా ఆలయాన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాట ముహూర్తంతో శ్రీకారం చుడతారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రాట మహొత్సవంలో ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాశి కన్నబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాకాశి ఉమామహేశ్వరరావు, మాజీ చైర్మన్ తాకాశి సత్యందొర, ధర్మకర్తలు తాకాశి కిషోర్, రమణబాబు, గొంపా నాని, బండి లక్ష్మి, తాకాశివీధి పెద్దలు పాల్గొన్నారు.



శ్రీ సాయిబాబా బిల్డింగ్ పెయింటర్స్ ఆధ్వర్యంలో ఆదివారం 66వ వార్డు కుమ్మరి వీధిలో సుమారు 40 మందికి లేబర్‌కార్డులు ముఖ్య అతిథిలుగా విచ్చేసిన వార్డు అధ్యక్షులు బొడ్డేటి విజయ్‌కుమార్, టీడీపీ నగర కార్యదర్శి దాడి వెంకటరమేష్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్డుల వలన ప్రభుత్వం అందజేసే అనేక సంక్షేమ పథకాలు మీకు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కె లక్ష్మణరావు, బి రాము, బి సుగుణ, ఎన్ సత్యాదేవి, ఎన్ తులసి, పి పైడిరాజు, డి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

-న్యూస్‌లీడర్, గోపాలపట్నం

ఉక్కు అమరులకు ఘన నివాళి



ఉక్కు స్మృత్యంజలి పార్క్ వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గాజువాక, న్యూస్‌లీడర్: ఉక్కు అమరులకు కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. ఉక్కు 36వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్మృత్యంజలి పార్కు వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కార్మికులు అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి నాయకుడు రమణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణకోసం మరో పోరాటానికి కార్మికులు సిద్ధం కావాలన్నారు. ఉక్కులో 1శాతం వాటలు విక్రయించిన అందుకు కార్మికులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఉక్కు సాధనకోసం అమరులైన 32మందికి ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. కాగా, ఉక్కు నిర్వాసితుల ఐక్యసంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌కార్డు కలిగిన ప్రతి నిర్వాసితునికు ఉక్కులో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగం కల్పించక పోతే తీసుకున్న ఖాళీస్థలాన్ని వెనుక్కు ఇవ్వాలని, లేకుంటే 50లక్షల రూపాయలు ఉపాధి భృతిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐడబ్ల్యు, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.


దళితుల పెన్నిది టీడీపీ: ఎమ్మెల్యే గణబాబు



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: దళితులు పెన్నిది తెలుదేశంపార్టీ అని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు పి గణబాబు అన్నారు. ఈ మేరకు స్థానిక జీవీఎంసీ 42 వార్డ్ సాకేతపురంలో చంద్రన్న ముందడుగు దళిత తేజం తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆయన వార్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. తదానంతరం తెలుగుదేశంపార్టీ జెండాను స్థానిక దళితుల కరతాన ధ్వనుల మధ్య ఎగురవేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దళిత బిడ్డలు మట్టిలో మాణిక్యాలని ఎప్పుడూ చెబుతుంటారు. చంద్రన్న అందుకే రెసిడెన్షియల్ స్కూళ్లకు శ్రీకారం చుట్టారన్నారు. ఇవాళ 188 సోషల్ రెసిడెన్సియల్ స్కూళ్లలో లక్షకు పైగా మన దళిత బిడ్డలు హాయిగా చదువుకుంటున్నారన్నారు.అబ్బాయికి 1000/- రూపాయలు అమ్మాయికి 1500/రూపాయలు చొప్పున 10నెలల పాటు 5 లక్షల మందికి ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ఇస్తున్నారన్నారు. మరో లక్ష మందికి పైగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు సమయానికి టిడిపి ప్రభుత్వం అందిస్తుందన్నారు.

డ్వాక్రా రుణమాఫీ ద్వారా దళిత మహిళలు లబ్ది పొందారని ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దాదాపు 3లక్షల మందికి స్వయం ఉపాధి లభించిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా 19 లక్షల మందికి ఇళు మంజూరు చేశారు. ఇందులో దళితులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ కమిషన్, ఫుడ్ కమిషన్ ,మాలలకు ఇవ్వగా హౌసింగ్ కార్పొరేషన్ లీడ్ క్యాప్ మాదిగలకు టీడీపీ హయాములో ఇవ్వడం జరిగిందన్నారు. మాదిగలకు రెండు ఎమ్మెల్సీలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు .తెలుగుదేశం మాదిగలకు అన్యాయం చేసిందని అబద్ధాలు ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. కనుక వైఎస్ఆర్సిపి దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని దళిత ఐక్యత కాపాడుకుంటూ మరింత అభివృద్ధి సాధించాలని ముందడి వేసేందుకు అందరూ సమన్వయంగా దళితులు చంద్రన్నకు అండగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రములో వార్డు టీడీపీ అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరావు, కార్యదర్శి బలభద్రరాజు, నగర ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు శరత్ చంద్రన్‌బాబు, కాలనీ సంఘ అధ్యక్షుడు కళ్యాణ్‌రాజు, చిన్న శంకరావు, మడప రాజారావు, జన్మభూమి కమిటీ సభ్యులు మహీపతిరావు, బొత్స గౌరీ, పాల్గొన్నారు.

26న గౌరీ కల్యాణ మండపం ప్రారంభోత్సవం



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: ఈ నెల 26న ఉదయం 10 గంటలకు సింహాచలం నందు ఉన్న గౌరీ కల్యాణ మండపం ప్రారంభోత్సవం (ఏ.సీ) జరుగునని కేంద్ర గౌరి (గవర)సేవాసంఘం అధ్యక్షుడు మళ్ల గౌరీ శంకర్ ఓప్రకటనలో తెలిపారు. ఇటీవలే బీఆర్‌టీస్ రోడ్డు నిర్మాణాల్లో భాగంగా కల్యాణ మండపం కొంత భాగము పోవడంతో మరల కల్యాణ మండపాన్ని అధునాతన వసతులతో నిర్మాణం చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కల్యాణ మండపంను నూతన హంగులతో ఏసీ సౌకర్యంతో లిఫ్ట్ సౌకర్యం కల్పించామని, వివాహాది శుభకార్యాలకు సింహాచలం దివ్య క్షేత్రమైన సమీపంలో ఉన్న ఈ కల్యాణ మండపం జాతీయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అదే విధంగా కల్యాణ మండపం ప్రారంభోత్సవ రోజున శ్రీ గౌరీమాత విగ్రహ మండప ఆవరణలో ప్రారంభించనున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కల్యాణ మండప ప్రారంభోత్స వానికి పశ్చిమ నియోజక వర్గం శాసనస భ్యుడు పి గణబాబు, అనకాపల్లి శాసన సభ్యుడు పీలా గోవింద్ సత్యన్నారాయణ, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ హాజరు కానున్నట్టు పేర్కొన్నారు. కావున జాతీయులు, మహిళలు ఈ కార్యక్రమానికి విచ్చేయాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

వివాహ ప్రోత్సాహకంలో జాప్యం తగదు

సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పాత్రపల్లి వీరుయాదవ్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ప్రభుత్వం దివ్యాంగులకు (వికలాంగులకు) ఇచ్చే వివాహ ప్రోత్సాహకంలో జాప్యం జరుగుతుందని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పాత్రపల్లి వీరుయాదవ్ ఆరోపించారు. స్థానిక ఉడ్‌పేటలో గల సంఘ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగులు వివాహం చేసుకుంటే వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా ప్రభుత్వం వారిచే లక్ష రూపాయలు దంపతులకు వివాహ ప్రోత్సాహకం అందజేస్తారు కాని గత కొన్ని సంవత్సరాలుగా ఈ వివాహ ప్రోత్సాహకం వికలాంగులైన దంపతులకు అందని ద్రాక్షలాగా మారిందన్నారు. వికలాంగుల అభివృద్ధికి తోడ్పడే పథకాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం దృష్టి సారించలేకపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వికలాంగుల సంక్షేమ కోసం పనిచేసే అధికారులు ఈ పథకం విషయంలో జాప్యం చేస్తూ నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎండీ అలిముద్దీన్, ముగడ సత్యనారాయణ, గెంజి కనకరాజు పాల్గొన్నారు.

21న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

విజయనగరం, న్యూస్‌లీడర్ : జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 21న ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి టి.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా ప్రెసిడెన్సియల్ స్కూల్ వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పోర్టు చైర్మన్ కృష్ణబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రెసిడెన్సియల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు పోర్టు రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరిగాయి ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా పోర్టు చైర్మన్ ఎం.తిరుమల కృష్ణబాబు హాజరై జ్యోతిప్రజ్వలన చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచే పిల్లలను క్రమశిక్షణ పెంచాలని సూచించారు. ర్యాంకుల కోసం పిల్లలపై ఒత్తిడి పెంచరాదన్నారు. పిల్లల ఎదుట ఎటువంటి గొడవలు, తగాదాలు మంచివి కాదన్నారు. పరస్పర అవగాహనతో పిల్లల విషయంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ఎస్ కళింగ కమాండింగ్ ఆఫీసర్ కమాండర్ గిరీష్ ఆర్. ప్రదాన్, ప్రెసిడెన్సియల్ స్కూల్ అధ్యక్షుడు ఆనంద్, రాధాకృష్ణ, సత్యనారాయణ, నవీన్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

19న గ్రామ నామాలపై ప్రసంగం



సీతంపేట, న్యూస్‌లీడర్ : ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం ఈనెల 19న ఉదయం 7 గంటల 25నిమిషాలకు గ్రామాలకు వాటిపేర్లు ఎలా వచ్చాయి అనే అంశంపై ఊరు పేరు పుస్తక రచయిత వాండ్రంగి కొండలరావు ప్రసంగాన్ని ప్రసారం చేస్తుంది.ఈ విషయాన్ని ఏ.ఐ.ఆర్. కార్య నిర్వాహ కనాధికార్లు, కొండలరావుకు సమాచారం పంపించారు.గత మూడేళ్లలో దేశ భాష లందు తెలుగు లెస్స ,పొందూరు సన్న ఖాదీ పరిశ్రమ ,ఫ్యాషన్ టెక్నా లజీ రంగంలో ఖాదీ, మె మెండోల రూపకల్పన తదితర అంశాలపై కొండలరావు ప్రసంగాలను ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం ప్రసారం చేసింది .


పేదలను ఆదుకోవడమే సీఎం ధ్యేయం



రోగుల కుటుంబసభ్యులకు చెక్కుల పంపిణీ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ఎన్నికల సమయంలో పేద వారికి ఏ కష్టం వచ్చిన కుటుంబ పెద్దగా ఆదుకుంటానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పుడు ఇచ్చిన మాట ప్రకారం పేద వారికి ఏ కష్టం వచ్చిన కుటుంబ పెద్దగా మన ముఖ్యమంత్రి మీకు ఉన్నారని అందుకే తన వంతు సహాయం అందిస్తున్నారని రాష్ట్ర రవాణశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన నిమ్మాడ గ్రామంలో తన క్యాంపు కార్యాలయంలో సంతబొమ్మాళికి చెందిన గాయత్రీ గిరిధర్, పుక్కళ్ల సన్యాసి, టెక్కలికి చెందిన బగాది సులోచనకు, వాడవలస సావిత్రికి చెందిన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరంతా గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై పేదరికంతో వైద్య సహాయం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి సహాయ నిధులు నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేశారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



పశువులకు వ్యాధి నిరోదక టీకాలు వేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : పశువుల్లో ప్రబలతున్న గాలి కుంటువ్యాధి నివారణలకు ముందస్తు జాగ్రత్తగా వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశుసంవర్థక శాఖ ఏడీ డాక్టర్ మంచు కరుణాకర్ అన్నారు. మండలంలో గల నిమ్మాడ గ్రామంలో పశువులకు వ్యాధి నిరోదక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మాడ పశువైద్యధికారి డాక్టర్ ఎం.రామ్‌కుమార్, పీఏసీ ఎస్ అధ్యక్షుడు కేహెచ్‌వీ. ప్రసాద్, ఎంపీటీసీ కింజరాపు అచ్చెన్నాయుడు ఉన్నారు.

పీహెచ్‌సీకి వైద్యాధికారి నియామకం



పాచిపెంట, న్యూస్‌లీడర్ పాచిపెంట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నికి రెండవ వైద్యాధికారిని పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ తరపున నియమించారు. ఈ మేరకు కొత్తగా నియమించిన సీహెచ్ స్వాతి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతాలు ప్రజలకు వైద్య ఆరోగ్య పరమైన సమస్యలు నుండి అధిగమించేందుకు రెండ వైద్యాధికారి నియా మకం జరగవల్సి ఉంది. కాని ఇక్కడ వైద్య ఆరోగ్యశాఖ తరపున కాంట్రాక్టు వైద్యురాలుగా డాక్టర్ పి.వి.లక్ష్మి నియమించబడగా ఐటిడిఏ తరపున కంట్రాక్టు విధానం కింద రెండవ వైద్యాధికారి పోస్టు భర్తీ జరిగిందని వైద్య ఆరోగ్య శాఖ వర్గాలు వారు తెలిపారు. ఇక్కడ రెగ్యులర్ వైద్యాధికారిగా సాలూరు కమ్యూనిటీ ఆసుపత్రిలో పనిచేస్తున్న సురేష్‌చంద్ర అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

25న రాష్ట్ర బ్రాహ్మణ జన సంఘ్ సమావేశం

బొబ్బిలి : రాష్ట్ర బ్రాహ్మణ జనసంఘ్ నూతన కార్యవర్గం సమావేశం ఈనెల 25న బాబామెట్ట, ఏడుకోవెళ్లదరిలో జిల్లా బ్రాహ్మణ్ జనసంఘ్ అధ్యక్షుడు పిడపర్తి సాంబశివశాస్త్రి అధ్యక్షతన జరుగుతుందని ఆ సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ ఆరోజు జిల్లా బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని బ్రాహ్మణ కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని రాష్ట్ర బ్రాహ్మణ జన సంఘ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా ఐక్యవేదిక నాయకులు భాస్కరావు తదితరులు కోరారు.

ప్రతి రోజు నూరు ఇళ్ల నిర్మాణాలు

జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశం



విజయనగరం,న్యూస్‌లీడర్ : నిర్దేశించిన సమయానికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో గృహ నిర్మాణశాఖ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో పనులు పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు మంజూరై పనులు ప్రారంభించని ఆయన ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి రోజు వంద ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. 2017 -18 సంవత్సరంలో మంజూరైన ఇళ్లు ఎక్కడా పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో విఆర్‌ఓలు భాగస్వామ్యం కావాలని చెప్పారు. నిర్మాణాల స్థాయిలపై వీఆర్‌ఓలు ప్రతిరోజు మాచారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ అధికారుల భాగస్వామ్యంతో గృహ నిర్మాణాల్లో పురోగతి సాధిస్తున్నారని అన్నారు. పార్వతీపురం డివిజన్‌లో వేగంగా పనులు జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. హుద్ హుద్ బాధితులను ఎలా గుర్తిస్తున్నారని ఆరాతీశారు. జిల్లాలో 1368 హుద్ హుద్ ఇళ్లు మంజూరయ్యాయని లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలన్నారు. అదే విధంగా అగ్ని ప్రమాదాల్లో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్లు మం జూరు చేస్తామన్నారు.

పిఎంఎజివై పథకంలో మంజూరైన ఇళ్లపై ఆరాతీశారు. లిడ్‌క్యాప్ సంస్థకు కేటాయించిన భూ ముల వినియోగంపై అడిగి తెలుసుకున్నారు. వినియోగించకుండా ఉన్న భూమిని వెనక్కు తీసుకుం టామని లిడ్ క్యాప్ సంస్థకు నోటీసులు జారీ చేయాలన్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. చంద్రన్న బాటలో నిర్మిస్తున్న రోడ్ల పురోగతిపై ఇంజనీ రింగ్ అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్, సంయుక్త కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు, డిఆర్ఓ ఆర్ఎస్ రాజ్‌కుమార్, గృహ నిర్మాణ శాఖ ఇఇ రమణమూర్తి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్, ల్యాప్‌ట్యాప్ రిపేరులో ఉచిత శిక్షణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అక్కయ్యపాలెం, సాయిసాద్ భవన్‌లో నిరుద్యోగ యువతకు హార్డ్‌వేర్, ల్యాప్‌ట్యాప్ రిపేరులో ఉచిత శిక్షణ సత్యసాయి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 45రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు సాగా సొల్యూషన్స్ అధినేత నారాయణరావు తెలిపారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. పూర్తివివరాలకు అక్కయ్యపాలెంలో గల తమ కార్యాలయనికి వచ్చి సంప్రదించాలని కోరారు

టెన్త్‌లో ఫలితాల్లో శతశాతం సాధించాలి : డిఈఓ



హెచ్‌ఎంల సమావేశం మాట్లాడుతున్న డిఈవో సాయిరాం.

నరసన్నపేట,న్యూస్‌లీడర్-: 10వ తరగతి ఫలితాలు శతశాతం సాదించుటకు ప్రతి హెచ్‌ఎం కృషి చేయాలని డిఈవో ఎం సాయిరాం అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నరసన్నపేట,జలుమూరు,సారవకోట,పోలాకి మండలాలకి సంబందించిన ప్రభుత్వ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు సమావేశంలో పాల్గున్నారు. ఈసందర్బంగా సాయిరాం మాట్లాడుతు గత సంవత్సరంలో సాదించిన ఫలితాలు సంతృప్తిగా ఉన్నప్పటికి ఈసంవత్సరంలో శతశాతం ఫలితాలు సాదించాలని ఆయన తెలిపారు. . ఈ కార్యక్రమంలో పాలకొండ,శ్రీకాకుళం డిప్యూటి డిఈవోలు బి. వెంకటరావు, అబోతుల .ప్రభాకరరావు,డిసిటిపి రజేంద్రప్రసాద్, ఆర్‌ఎంయస్ డిప్యూటి డిఈవోలు విజయకుమారి,ఎంఈవో యు.శాంతారావు,హెచ్‌ఎంలు చక్రవర్తులు వెంకటరావు,ఎస్.నిర్మలదేవి,ఉమాకుమారి,వి.వి రత్నాలరాజు తదితరలు పాల్గొన్నారు..

డీఆర్‌డీఏ సొసైటీపై కలెక్టర్‌కు ఫిర్యాదు



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సొసైటీ ప్రతినిధులు

నరసన్నపేట,న్యూస్‌లీడర్ :స్థానిక ఇందిరానగర్ పల్లిపేట జంక్షన్ వద్ద డి.ఆర్.డి.ఎ కు సంబందించిన జనపనార పరికరాలు తయారి కేంద్రం బిల్డింగ్ సోసొటి అధ్యక్షులు టంకాల అర్జున్ తన సంతో ప్రయోనాలకోసం ఉపయోగించుకుంటున్నారని అలది కేవలం ప్రజాప్రయోనాలకు మాత్రం ఉపయోగించుకోవలసి భవనం తనాన్ని తన తల్లి సుశీలమ్మ పేరున రిజిస్టషన్ చేయిందారని దానిని రద్దు చేయాలని సోసైటి డైరెక్టర్స్ చింతు రామారావు,సదాశివుని క్రిష్ణ,ఇంజనీరు క్రిష్ణ,బి.ఎస్.శర్మ జిల్లా కలెక్టర్‌కు పిర్యదు చేసారు.డి.ఆర్.డి.ఎ ఆధ్వర్యంలో లక్షాలాది రూపాయలతో వెచ్చించిన జనపనార శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.ఈ కేంద్రాన్ని కొన్నాళ్ళు నడిపినప్పటిక కాలక్రమేణా ఈ కేంద్రాన్ని నిర్వహించబడలేకపోయ్యారు.అది ఖాళీగా ఉన్న ఈభవనాన్ని సోసైటి అధ్యక్షులు టంకాల అర్జున్ తన తల్లి పేరున రిజిస్టషన్ చేయిందారని ఈ భవనం ప్రజాప్రయోజనాలకోసం నిర్మంచే ప్రభుత్వ భవనం కనుకు దానిని నిలుపుదల చేయించాలని,ఈ భవనం కాకుండ గతంలో మరో వ్యక్తికిచ్చిన స్థలం కూడ బైలా ప్రకారం రద్దు చేస్తే దానిని కూడ రిజిస్టసన్ చేసారని అందుకు ఈభవనంతో పాటు మరో ఇద్దరకు చేసి రిజిస్టషన్‌లను రద్దుచేయించి వాటిని ప్రభుత్వం రక్షించుకోవాలని సోసైటి ఉపాధ్యక్షులు చింతు.రామారవు, డైరెక్టర్స్ సదాశివుని క్రిష్ణ,ఇంజనీరు క్రిష్ణ,బి.ఎస్ శర్మ కలెక్టర్‌కు పిర్యదు చేసారు.

రజకులను ఎస్సీ జాబితలో చేర్చాలి



పాదయాత్ర చేస్తున్న రజకుల సంఘం ప్రతినిధులు.

నరసన్నపేట,న్యూస్‌లీడర్-: రాజకులను ఎస్సి జాబితలలో చేర్చాలని రాష్ట్ర రజక అభ్యుదయ సంఘం అధ్యక్షులు సంకేళ్ళ,రాంబాబు, నవ్యంధ్ర ప్రదేశ్ వృత్తిదారుల రాష్ట్ర రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు అద్దాల.నరసింహారావు అన్నారు.రజక చైతన్య పాదయాత్ర ఇచ్చాపురం నుండి 13 జిల్లాలు వరకు ఈనెల 10న ప్రారంభించి నరసన్నపేట పాతబస్టాండ్ చేరుక్ను సందర్బంగా వారు స్థానిక రజకులతో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలోస్థానిక ప్రతనిధులు త్రినాధరావు,ఎం. కోటేశ్వరారవు, శేఖర్,కృష్ణారావు.ఎ. నర్సింహమూ ర్తి,వప్పంగి పైదిరాజు తదితరలు పాల్గొన్నారు.

అట్రాసిటీ చట్టాలు పకడ్బందీగా అమలు

సంయుక్త కలెక్టర్-2 నాగేశ్వరరావు



మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్-2 నాగేశ్వరరావు

విజయనగరం, న్యూస్‌లీడర్ : అట్రాసిటి కేసుల పరిష్కారం వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అట్రాసిటి కేసుల నివారణ, జిల్లా విజిలెన్స్ మరియు మోనిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్రాసిటి కేసులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అట్రాసిటి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి బాధితులకు పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి ఆర్ఎస్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ 51 మంది ఎస్‌సిలకు, 8 మంది ఎస్‌టిలకు పరిహారం చెల్లించామని, ఎస్‌సి బాధితులకు రూ.79 లక్షల20వేలు, ఎస్‌టి బాధితులకు రూ.17 లక్షల 20వేలు చెల్లించామన్నారు. ఇంకా రూ.39, 750 చెల్లించాల్సి ఉందన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.సునీల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 8వ తేదీన నిర్వహించిన విజిలెన్స్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై కమిటీ సభ్యులకు కేసుల వారీగా వివరించారు. కమిటీ సభ్యులు బసవ సూర్యనారాయణ మాట్లాడుతూ 1994-95లో దళితులకు కేటాయించిన భూముల్లో దళితులు సాగులో ఉన్నప్పటికీ హక్కులు కల్పించకపోవడంతో దళితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో అసైన్డ్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోందని, దానిని నివారించాలని కోరారు. అదేవిధంగా వి.టి.అగ్రహారం, ద్వారపూడి, బాడంగి, బొండపల్లి మండలం బి.రాజేరు గ్రామాలకు చెందిన అట్రాసిటి కేసులను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో నెల్లిమర్ల శాసనసభ్యులు పతివాడ నారాయణస్వామి నాయుడు, ఆర్‌డిఓలు, జె.వి.మురళి, బి.సుదర్శనదొర, అడిషనల్ ఎస్‌పి ఎ.వి.రమణ, టౌన్ డిఎస్‌పి ఎ.వి.రమణ, ఎస్‌టి సెల్ డిఎస్‌పి టి.త్రినాథ్, ఎస్‌సి కార్పొరేషన్ ఇ.డి. ఎం.రాజు, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు నారాయణుడు, పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాసుని ఊరేగింపు



స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

సాలూరు, న్యూస్‌లీడర్ : సాలూరు పట్టణంలో ఆదివారం కలియుగ వైకుంఠమైన తిరుమల దివ్యక్షేత్రంలో ప్రతిరోజు శ్రీవారికి జరిగే సుప్రభాతం నుండి ఏకాంత సేవ వరకు ప్రధాన సేవలను స్థానిక శ్రీవేణు గోపాల స్వామివారి ఆలయ ప్రాంగణంలో జరుపనున్నారు. ఈ కార్యక్రమంలో భాగం గా శ్రీవేంకటేశ్వరస్వామి వారిని సాలూరు పట్టణం లోని తిరువీధుల్లో ఘనంగా ఊరేగింపు కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణం నలుమూలల నుంచి భక్తులు పాల్గొన్నారు. కొంతమంది భక్తులు కోలాటం ఆటతో స్వామివారిని ఊరేగించారు. ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి, కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గెడ్డ ఆధునీకరణకు ఎంపీ, ఎమ్మెల్యే శంకుస్థాపన



గెడ్డను పరిశీలిస్తున్న కంభంపాటి హరిబాబు, వెలగపూడి రామకృష్ణబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సీబీఐ డౌన్ నుండి కనకమ్మ గుడి, మధుర వీధి, రాజకవీధి గుండ వుడాపార్కు మీదుగా బీచ్‌లో కలిసే ప్రధాన గెడ్డ ఆధునీకరణకు రూ.14కోట్లతో (స్మార్ట్ సిటీ నిధులతో) వెలగపూడి రామ కృష్ణ బాబు విశాఖపట్నం ఎంపీ కంభంపాటి హరిబాబు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పోతనరెడ్డి, అమరేం ద్ర తదితరులు పాల్గొన్నారు

కేజీహెచ్‌లో రోగుల సహాయకులకు ఉచిత భోజనం



భోజనం అందజేస్తున్న వీతం కాలేజీ విద్యార్థులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వీతం కాలేజీ మేనేజిమెంట్ ఆర్థిక సహకారంతో కేజీహెచ్‌లో మధ్యాహ్నం భోజనం, 500 మంది రోగి సహాకులకు హరేకృష్ణమూమెంట్ సేవా సంస్థ కేజీహెచ్‌లో భోజన వితరణ కార్యక్రమంలో నిర్వహించారు జితమిత్ర స్వామిజీ ఈ సందర్భంగా ఆయన వీతం కాలేజీ యాజమాన్యం సేవలను అభినం దించారు. రాబోవు రోజుల్లో ఈ ఉచిత ఆహారాన్ని నెలలో 30 రోజులు నిర్విఘ్నంగా అందించేందుకు తగిన సహాయ సహకారాలను అందచేయవలసినదిగా హరేకృష్ణ మూమెంట్ వారు అన్ని వర్గాల ప్రజలను విజ్ఞప్తి చేసారు.

గంభీరం గ్రామంలో మైక్యూర్ వైద్య సేవలు



రోగులను పరీక్షిస్తున్న మైక్యూర్ దాక్టర్లు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :గంభీరం గ్రామ పంచాయతీ కార్యాయలంలో మైక్యూర్ ఆస్పత్రి వైద్యులు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్యశిబిరంలో 110మంది రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా అందజేసారు. గ్రామ ప్రెసిడెంట్ బి.రమణ, ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్యశిబిరంలో మైక్యూర్ వైద్యులతో పాటు గ్రామ కార్యదర్శి డి.అప్పలరాజు, శ్రీను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ్‌పై నిప్పులు చెరిగిన 'దేవిశ్రీ' గళం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అక్షరం అగ్ని పర్వతమైంది. పాట ఫిరంగిలా చెలరేగింది. ఓవక్క హుదూత్ తుఫాను, మరోపక్క సాగరతీరం కోత విశాఖను కుదిపిన నేపథ్యంలో విశాఖ ఉత్సవ్ నిర్వహణ ఎవరిని ఉద్ధరిం చడానికని పర్యావరణ కళామండలి సూటిగా ప్రశ్నించింది. ఉదయం జీవీఎంసీ ఎదుట మహాత్మా గాంధీ విగ్రహం ముందు వర్ధమాన ప్రజా గాయకుడు, కవి దేవిశ్రీ (మజ్జి శ్రీనివాస్) స్వరపేటికలో ఉత్తరాంధ్ర జనం గుండెల్లో బాధ అక్షర తూణీరమై ప్రజల్ని వక్కదోవపట్టించే సర్కారు చేష్టల్ని తూర్పారబెట్టింది. 'ఉత్తరాంధ్ర రగులుతోంది అగ్నిపర్వతంలా... ఉత్సవాల పేరుజెప్పి దగా చేస్తే ఎట్లా. అనే పల్లవితో సాగిన ఈ పాటలో ప్రతి పదం ప్రస్తుత పరిస్థితులను కళ్లకు కట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొని దేవిశ్రీ ఆవేదనకు తమ సంఘీభావం తెలిపారు. విశేష సంఖ్యలో స్థానికులు ఈ కార్యక్ర మానికి తమ మద్దతు తెలియజేసి ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు.

ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలం




కబ్జా చేస్తున్న ప్రభుత్వ స్థలం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : మండలంలో గల తిలారు,నారాయణవలస రహదారి పై తుంబుయ్యపేట వద్ద రోడ్డు పక్క ఉన్న పోరంబోకు స్థలాన్ని అ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన వారు అక్రమంగా ఆక్రమిస్తున్నారని ఈ మేరకు స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆ గ్రామానికి చెందిన గొద్దు చిరంజీవులు ఆరోపించారు.. పంచాయతీ రాజ్ రోడ్డు పక్క ఖాళీ స్థలంలో ఇళ్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి కృషి చేయాల్సిన అధికారులు ఈ కబ్జాను ప్రోత్సహించడం అన్యాయమన్నారు. దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

మనుషులు మూడు రకాలుంటారు.
ఏదో జరుగుతుందని ఆశిస్తూ కూర్చునేవారు.
ఏదైనా జరిగితే చూసి ఆశ్చర్యపడేవారు.. ఏది జరగాలనుకుంటారో అది జరిగే
వరకూ అలుపెరగకుండా.. అవిశ్రాంత పరిశ్రమ చేసి సాధించేవారు.
ఆశించిన ఫలితం రానప్పుడు నిరుత్సాహం సహజం.
అందుకే శరీరానికి స్నానం ఎలాగో..
మనసుకు ప్రేరణ ప్రతిరోజూ అవసరం.



ప్రతిభామూర్తి పఠాభి శతజయంతి ప్రారంభం





తిక్కవరపు పఠాభిరామిరెడ్డి ప్రముఖ తెలుగు కవి, తెలుగు, కన్నడ సినిమా నిర్మాత, దర్శకుడు. పఠాభిగా ఆయన ప్రసిద్ధుడు. ఫిడేలు రాగాల డజన్, పఠాభి పన్‌చాంగంఅనేవి ఆయన ప్రసిద్ధ రచనలు. ఆయన తెలుగులో పెళ్లినాటి ప్రమాణాలు, శ్రీకృష్ణార్జున యుద్ధం, భాగ్యచక్రం సినిమాలు నిర్మించాడు. కన్నడ సినిమా రంగానికి తొలి స్వర్ణ కమలం సాధించిపెట్టిన సంస్కార చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం వహించాడు. చండ మారుత, శృంగార మాస, దేవర కాడు అనే కన్నడ సినిమాలను నిర్మించాడు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. సాహిత్యం, సినిమాలేగాక రాజకీయ, సామాజిక రంగాల్లో కూడా కృషి చేసాడు.

పఠాభి 1919 ఫిబ్రవరి 2 న నెల్లూరులో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో జన్మించాడు. తండ్రి పేరు రామిరెడ్డి. భూస్వామి. మహాత్మా గాంధీ వారి ఇంటికి వచ్చినపుడు, ఆయన స్ఫూర్తితో అంతా స్వాతంత్ర్య సమరంలోకి దూకారు. రవీంద్రనాథ టాగూరు స్ఫూర్తితో పఠాభి శాంతి నికేతన్‌కు వెళ్ళి చదువుకున్నాడు. పట్టభద్రుడయ్యాక కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆంగ్ల సాహిత్యంలో మాస్టర్స్ డిగ్రీ చదివాడు. 1938లో కలకత్తా నుండి తిరిగివచ్చి కొన్నాళ్ళు గూడూరులో కుటుంబ వ్యాపారమైన అభ్రకం ఎగుమతి వ్యాపారం చేసాడు. తరువాత అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో గణితం చదివాడు. అమెరికా వెళ్లేముందే ఫిడేలు రాగాల డజన్ రచించాడు. తెలుగు ఆధునిక కవిత్వంలో ఇది కొత్త పుంతలు తొక్కింది. ఇప్పటికీ దానికి ఆదరణ ఉండడం గమనార్హం. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో సైన్యంలో చేరాలని అమెరికాబలవంతపెట్టింది. బ్రిటీషువాళ్ళు భారతీయుల్ని జైళ్లలో నెట్టినందుకు నిరసనగా సైన్యంలో చేరేందుకు నిరాకరించారు. సాహసోపేత యాత్రతో అమెరికా వదిలి దక్షిణ అమెరికా, ఆఫ్రికాల మీదుగా నౌకలో భారత్ చేరుకున్నాడు.

దేశంలో అడుగుపెట్టాక 1947లో స్నేహలతా పావెల్ అనే తమిళ బెంగాలీ క్రిస్టియన్ మహిళను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. ఆమె నటి. సామాజిక కార్యకర్త కూడా. ఆమె కోసం అపారమైన ఐశ్వర్యాన్ని సైతం వదులుకున్నాడు. దంపతులిద్దరూ ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో పాలుపంచుకున్నారు. పీపుల్స్ యూనియన్ ఆఫ్ సివిల్ లిబర్టీస్ వ్యవస్థాపక సభ్యుల్లో ఆయనొకడు. సోషలిస్టు పార్టీలో పనిచేశాడు. వీరికి ఇద్దరు సంతానము. కుమారుడు కోనార్క్ రెడ్డి ప్రముఖ ఫ్లెమెంకో గిటార్ వాద్యకారుడు. కూతురు నందనారెడ్డి కార్మిక న్యాయవాది, సామజిక సేవ కార్యకర్త

కె.వి.రెడ్డితో కలిసి జయంతి పిక్చర్స్‌ను స్థాపించి తెలుగు చిత్రాలు తీశారు. పెళ్లినాటి ప్రమాణాలు చిత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అవార్డు దక్కించుకుంది. 1971లో సంస్కార చిత్రం రాష్ట్రపతి నుంచి స్వర్ణకమలం అందుకుంది. ఈ సినిమాలో ఆయన భార్య స్నేహలత కథానాయిక. ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితం అనుభవించి, అనారోగ్యంతో స్నేహలత 1977లో మరణించింది.

87 ఏళ్ళ వయసులో 2006 మే 6న పఠాభి బెంగుళూరులో మరణించాడు. ఆయన రాసిన ఒక తమాషా అయిన కవిత, నెలల పేర్ల మీద.

కాలండర్ కవిత - పఠాభి

జనవరి: పనీ పాటలన్న నా కయిష్టము / పాటలు వ్రాయటం నాపని
ఫిబ్రవరి: పంట పండిచటంలో పూజ్యమయినా / కోతలు కోయటంలో మొనగాడు
మార్చి: గణితము కన్ననూ నాకు / మణితము ఇష్టము
ఏప్రిల్: తలంబ్రాలు కాదు / అది తలన్ బ్రాలు
మే: రామ రాజ్యం కాదు నేను కోరేది / నేను కోరేది విరామ రాజ్యం
జూన్: పాలు రాకున్నా ఫరవాలేదుగాని / తపాలు రాకున్న చాలా ఆదుర్దా
జులై: వివాహం ముందు కలకంఠులుగా ఉండే / అనేక స్త్రీలు తర్వాత / కలహాకంఠులుగా మార్తారు
ఆగస్టు: నాయంత లేచనుకుంటాడు / నియంత
సెప్టెంబరు: సత్తుకన్న సత్తువకే / నోరు ఇప్పుడు
అక్టోబరు: బ్యాంకు చెక్కుల కన్ననూ నాకు / భామ చెక్కులు ఇష్టము
నవంబరు: రాయి చౌదరి శిల్పి
డిసెంబరు: రామాయణంలో వున్నదంతా మాయ"

'పన్' పేరిట ఎన్నో హాస్యోక్తులు చెప్పారు ఈ కవి.
"తీసినా వేసినా బాధ కల్పించునవి పన్నులు."
'ఉద్యోగులలో రెండు రకాల వారున్నారు చేసేవారు కొందరు కాజేసే వారు కొందరు.
'ఈనాడు అంతా తారుమారు, ఆశలు మన్ను ముట్టినవి, ధరలు మిన్ను ముట్టినవి.'
'వెలయాలు చాల ప్రియము, ఆలు చాల సరసము.'
'సధవ-తలిరుబోడి -విధవ-తలబోడి.'
'సారాయి త్రాగినవాడు షరాయి వీడిపోతున్నా తాను వయ్యారాయి ననుకొంటాడు.'
'పాపం చేయకుండా గర్భం దాల్చింది క్రీస్తుమాత మరియమ్మ గర్భం దాల్చకుండా పాపం జేయాలని కొందరు సుందరీమణుల కోరిక.'
'సంఘ మర్మం- ఒకని కూతురు మరొకనికి పెండ్లాము వేరొకనికి తల్లి కూడాను.'
'చాలామంది నీతివంతులుగ వుండటం చాలినంత ధైర్యం లేకపోబట్టి - అవినీతికి అతి సాహసం కావాలి.'
'ముండ మోయుటకన్న బండ మోయుట మేలు.'
"స్త్రీకి శృంగారవంతమ్ము చీర,అని సుమతి అంటాడు చీర లేకున్న స్త్రీ మరీ శృంగారవంతమంటాను."
"గాంధీమహాత్ములు ఒకే ఒక్కరు - బ్రాందీ మహాత్ములు మటుకు పెక్కురు."
"ఈ కాలం విద్యార్థులలోన శాస్త్ర విజ్ఞానానికి చాలా ప్రాముఖ్యం అందులో మరిన్నీ కామశాస్త్ర విజ్ఞానం."
"పదవి కోరను నేను నేను కోరేది పెదవి."
"పాశ్చాత్య సంఘంం: తన స్నేహితులంతా తన భార్యను, తాను తన స్నేహితుల భార్యను కామించుటకు వీలున్న విధానము."
'ఎయిర్ హోస్టెస్ వ విమానవతి."
'బాగుపడాలన్న - భయం వద్దు భక్తి వద్దు."
"స్కిన్ డాక్టర్ల వద్దకు పోవటం పొరబాటు చర్మం వలిచేస్తారు."
"కాంచనం, కాంత, కాదంబరి అనేవి జగత్తులో ముక్కాలు మిగిలింది నేను."
"హరి సేవవల్ల స్వర్గప్రాప్తి సందిగ్ధము మనోహరి సేవవల్ల భూలోకమే స్వర్గతుల్యము."
"నిత్యమూ నాకు ఆలు బహువచనంగానే ఇష్టము."
"కులతత్వము ఖిలానికి హేతువు - కుల హీనులదే భవిష్యత్తు."
"విధవకు గుడితీసి కొమ్ములు పెట్టేట్లు చేశారు వీరేశలింగంగారు."
"మనస్సును స్వాదీన మందుంచుట సులభమే నాకు దేహాన్ని స్వాధీనమందుంచుట కష్టాతి కష్టముగు కార్యము."
"కాంతల జయించుట ద్వివిధంబు 1.అందినచో జుట్టి పట్టి కిందకు రమ్ము - 2.అందనిచో కాళ్ళు పట్టి పయికి లెమ్ము."
"చెరకు చనుటకన్నను చెరకు తినుట సులభము."
"ముడి విప్పిన కోక శాస్త్రము సులభంగా బోధ పడుతుంది."
"పణ్యాంగన పుణ్యానికి వస్తుందా, పాపం."
"మదుని కయ్యానికి మదతి కాలు దువ్వినాడు మనోహరుడు."
"కాంతతో ప్రశాంత జీవితం దుష్కరము కాంతవినా ప్రశాంత జీవితం దుస్సాధ్యము."
"కాముకి మనసు 'మెత్త'మనసు."
"నరలోకమునకు 'క' ప్రత్యయం చేరుటవల్ల నరకలోకం ఏర్పడుతుందిఅంతేగాని వేరే నరకలోకం వేరే లేదు లోకం లేదు."



సాహిత్య అకాడెమీ కొత్త కార్యవర్గం ఏర్పడగా, అధ్యక్ష హోదా ఈ సారి 1998 తరువాత తిరిగి, కన్నడ దేశానికి దక్కింది. 1998లో యు.ఆర్ అనంత మూర్తి తరువాత, ప్రస్తుతం ఫిబ్రవరి పన్నెండున సాహిత్య అకాడెమీ



కె. శివారెడ్డి


అకాడెమీకి తగు దిశా దర్శనం చేయగలరు అన్న ఆశాభావం నలు దెసలా వ్యక్తం అవుతున్నది. హంపి లోని కన్నడ విశ్వ విద్యాలయం పూర్వ ఉప కులపతిగా, ఉత్తర కన్నడ మాండలికం తన కవితలు, నాటకాలు, ఇతర రచనల్లో సృజనాత్మకంగా ఉపయోగించిన సాహిత్యవేత్తగా మంచి గుర్తింపు ఉన్న వారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కి , కర్నాటక నాటక అకాడెమీకి కూడా వారు ఉన్నత పదవులని నిర్వహించారు. షికాగో విశ్వ విద్యాలయంలో కొంత కాలం బోధన తరువాత, తాను బెంగళూర్ విశ్వ విద్యాలయంలో రెండు దశాబ్దాలకు పైగా, ఆచార్య వృత్తిలో ఉన్నారు. ఇరవై అయిదు నాటకాలు, పదకొండు సంపుటాల కవిత్వం, అయిదు నవలలు, పదహారు పరిశోధనలు వారి నిరంతర సాహిత్య కృషిలో భాగంగా వెలుగు చూశాయి. జానపద కళా రంగం, విద్యా, సాహిత్య అంశాల పైన పలు రచనలు వెలువరించారు. వీరి పోతున్న ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, అలాగే, దక్షిణ భారతీయ సాహిత్య సమ్మేళనం, వంటివి, అనేక ప్రాతిపదికలు పరిశీలనలో ఉండి పోయాయి. ముఖ్యంగా అనువాద ప్రణాళిక విస్తరించి, నిర్దిష్టంగా, తెలుగు సాహిత్య రచనలు భారతీయ భాషల్లోకి, ఆంగ్లం లోకి వెళ్ళేలా, కొత్త కమిటీ ఆలోచనలు చేయాలి. అందుకు తగు పరిణతి, అంతర్జాతీయ దృక్పథం, ప్రగతిశీల స్వభావం, బహుళ సాంస్కృతిక చైతన్యం గల శివారెడ్డి వంటి కన్వీనర్ వలన తెలుగు సాహిత్య సంఘం, తన ప్రతిష్ట, దేశ భాషల్లో పెంపొందేలా, వీరి నేతృత్వంలో పని చేస్తుందని ఆశించవచ్చును. సాహిత్య రంగంలో కొత్త కమిటీ జాతీయంగా, భాషీయంగా ఏర్పాటు

సాహిత్య అకాడెమీ కొత్త కార్యవర్గం

అధ్యక్ష పదవికి ప్రముఖ సాహితీ వేత్త, ఎనభయ్యేళ్ళ చంద్రశేఖర కంబర్ ఎంపిక అయ్యారు. 1964 వరకూ జవహర్లాల్ నెహ్రూ దేశ ప్రధాని అయినందుకు కాకుండా, ఆయన స్వయానా రచయిత, సాహిత్య వేత్త కావడం మూలాన అకాడెమీ అధ్యక్ష పదవిలో కొనసాగారు. అటుపై సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుసేన్, సునీతి కుమార్ చటర్జీ, కె.ఆర్ శ్రీనివాస అయ్యంగార్,(రెండు సార్లు) ఉమా శంకర్ జోషి, బిరేంద్ర కుమార్ భట్టాచార్య, యు.ఆర్. అనంతమూర్తి, రమా కాంత్ రథ్, గోపీ చంద్ నారంగ్, సునిల్ గంగోపాధ్యాయ్ (పదవిలో మరణం) విశ్వనాథ్ ప్రసాద్ తివారీ, నిర్వహించగా, 2018 నుంచి, 2022 వరకూ, ఈ జాతీయ సంస్థ అధ్యక్ష పదవి లో చంద్ర శేఖర్ కంబర్ బాధ్యతలు నిర్వహిస్తారు.

కంబర్, ప్రఖ్యాత రచయిత, జానపద గేయ కర్త, సినిమా దర్శకులు కావడం, బహు కళా రంగాల్లో అనుభవం ఉన్న వ్యక్తి. సాహిత్య నాటకాలు భారతీయ భాషలు, అలాగే ఆంగ్లం లోకి కూడా అనువాదం జరిగాయి. కర్నాటక రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల కోసం వీరు కొన్ని డాక్యుమెంటరీలు కూడా నిర్మించారు. సాహిత్య అకాడెమీ అవార్డులతో పాటు, జ్ఞాన్ పీఠ్ , కబీర్ సమ్మాన్ , కాళిదాస్ సమ్మాన్, మొదలయిన పురస్కారాలు పొందిన వారు. ఫుల్బ్రైట్ స్కాలర్ గా, సాహిత్య పరిశోధకులు కూడా. దక్షిణ భారతీయ సాహిత్య రంగం, మరింత ప్రాధాన్యత సంతరించుకుని, తన ప్రతిష్ఠను పెంపొందించుకోగలదని ఆశిద్దాము.

అలాగే తెలుగు భాషా కమిటీ కార్యవర్గ సభ్యులుగా, కమిటీ కన్వీనర్‌గా ఆధునిక కవిత్వ చేతనతో ఎన్నో సంపుటాలు వెలువరించిన ప్రజల కవి, ప్రముఖ కవి, బహు పురస్కృత కె. శివారెడ్డి ఎన్నిక కావడం మంచి పరిణామం. తెలుగు భాషకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు గల నిధులను రెండు రాష్ట్రాలలోనూ సముచితంగా వినియోగించడంలో మేలైన పాత్ర పోషించి, తెలుగు ప్రాంతాల్లో జరగకుండా



చంద్రశేఖర్

అయిన ఈ సందర్భంలో, జాతి తరపున శుభాకాంక్షలు.

-రామతీర్థ
98492 00385

ప్రతి సోమవారం

రైటర్స్ అకాడమీ

వారం వారం విపుల సాహిత్య విహారం

మానవ పురాణం

ఇంకెన్నాళ్ళు ఈ
మహిత మానవ శక్తి విస్మరణ కాండ
ఎన్నాళ్లు ఈ కలలు కంటారు
కోటానుకోట్ల దేవతల దీవెనల గురించి
చరిత్ర నిర్మాణ శిల్పుల
చేతి చలువల కథలు ఎవరూ
గానం చేయరేం
కొండలు బద్దలు కొట్టిమహానదుల మార్గం మళ్లించి చవుడు నేలల్లో
వెండి పూలు పూయించిన మనిషి గాథ అవసరం లేదా మన
మనిషి పేరు మీద ప్రపంచంలో
ఒక్క పవిత్ర మానమైనా ఎందుకు లేదో
ఎవరైనా చెపుతారా
శుభ సమయాల షామాన్ లూ పూజారుల
నోటి తుప్పర లోంచి ఊడి పడతాయా
మనిషి శ్రమించి, రమించి, గమించి జయించినవే
పరమ పవన ఘడియలు కావా
రాచ పీనుగలను కాపాడే
రాతి పిరమిడ్ల
దివ్య నిర్మాణ పురాణ పారాయణం కాదు
మానవ ప్రజ్ఞకి విస్తు పో!
నుదురు నేలకు తాకించి
మనిషి పరిశ్రమకి నమస్కరించు !
చివరి దేవుడిని ఊహించుకో, కానీ
ఆఖరి మనిషి ఆలోచన కూడా చేయకు!



ఢిల్లీలో ఈనెల 15న సాహిత్య అకాడమీలో అవార్డు స్వీకరిస్తున్న కవి

-దేవిప్రియ

మనవడు

వాడు అడుగు పెడితే చాలు
గ్రీష్మంలో వసంతం పూస్తుంది
తన బుల్లి రెక్కలు తెరుచుకుని వాలిన ప్రతిసారీ
నేను విరబూసిన చెట్టయిపోతాను
అర్థం కాని భాషేదో
సతత హరిత వనాల్లా ప్రవహిస్తో ఉంటుంది
మార్మిక సౌందర్యమేదో
వెదజల్లిన అత్తరు సువాసనల్లా ఇల్లంతా వ్యాపిస్తుంది
వస్తువులన్నీ స్థాన భ్రంశమై
అబ్ స్ట్రాక్ట్ చిత్రపటంలా అలరిస్తూ ఉంటాయి
బుల్లి పాద ముద్రలు మా తాత వేలిముద్రల్లా
నేల కాగితం మీద చెరిగిపోని
నిశానీల్లా పడుతుంటాయి
నాలుగు పళ్లేసుకుని నవ్వినప్పుడల్లా
ఎనభయ్యేళ్ళ మా నాన్న
నేనింటికి వచ్చినప్పుడల్లా మిగిలిన కాసిని పళ్లతో
నవ్వి పలకరించినట్టు ఉంటుంది
పక్షుల సంగీతంతో నిదుర లేచే
పెరట్లోని మామిడి చెట్టు
వాడి గొంతు వింటూ కొమ్మల తలలూపుతుంది
ఇల్లు పాపాయిలా మారి అల్లరిగా ఆడుకుంటుంది
వాడు వాడి అమ్మా నాన్నా చేయి పట్టుకుని
వెళ్ళేటప్పుడు మాత్రం
బోసిపోయిన ఇల్లు అలిగిన పసివాడవుతుంది
పెరటి చెట్టు బెంగ పడి
నిరసన జెండాలా కదులుతుంది
నేను ఎడారిలా మారి
నిశ్శబ్దంలో నిలువునా పాతుకుపోతాను
మళ్ళా వాడు వచ్చే రోజు పువ్వులా వికసించడానికి
శిలాజపు మొగ్గలా మారి పోతాను



-సలీం

శివ సంబంధ గూఢ చిత్ర పద్యం



మొన్నే శివరాత్రి జరుపుకున్నా ము కదా. మన సంస్కృతిలో దక్షిణాన రామేశ్వరం నుండి ఉత్తరాన కైలాసం దాకా పడమటన సోమనాథ దేవా లయ శివ లింగం నుంచి, తూర్పున త్రిపురలో కామ దహనమూర్తి దాకా మనకు ఈ భారత భూమి శివార్చనతో వేల ఏళ్ళుగా వెలుగొందుతున్నది. శైవాత్మకమైన సాహిత్యం కూడా సంస్కృతం, దేశ భాషల్లో కొల్లలు వాటిలో ఒక పద్యం ఇలా సాగుతుంది ప్రత్యేకంగా.

శివశివ రాతి రాతి శ్రితజీవన జీవన యాత్మ యాత్మ బాం
ధవధవ రాజిరాజిత పదావర దావర ధీరధీర దీ
నవనవ సంతసంతత సునందన నందన భాను భాను గౌ
రవరవ కాండకాండద నిరంజన రంజన కాయకాయజా

(సారంగధరీయము - 4-123)

శివ - శుభమైన, శివరాతి - శంకర ఆప్తుడగు కుబేరుని వంటి,
రాతి - ఈవినిగలవాడా, శ్రితజీవన - ఆశ్రితులకు జీవనమైనవాడా,
జీవ - బృహస్పతివంటి, నయ - నీతియుక్తమైన, ఆత్మ -
బుద్ధిగలవాడా, ఆత్మబాంధవ - ప్రాణస్నేహితులైన,
ధవరాజి - రాజసముదాయముచేత, రాజిత - ప్రకాశింపబడిన,
పదా - స్థానముగలవాడా, వరదా - కోర్కెల నిచ్చువాడా,
వర - శ్రేష్ఠమైన, ధీర - పర్వతమువంటి, ధీర - ధైర్యముగలవాడా,
దీనవన - దీనజనులనే అరణ్యమునకు, వసంత - వసంతునివంటివాడా,
సంతత - నిరంతరమును, సునందన -
మంచి సంతానముయొక్క, నందన - సంతోషముగలవాడా,
భాను - సూర్యుని వంటి, భాను - కాంతులుగలవాడా,
గౌరవ - గురుత్వమైన, రవ - ధ్వనులయొక్క కాండ -
సముదాయమునందున, కాండద - మేఘమువంటివాడా,
నిరంజన - దోషరహితమైన, రంజన - రంజించునట్టి,
కాయ - శరీరము నందున, కాయజా - మన్మథునివంటివాడా
ఇది అర్థ కాఠిన్యం కారణంగా గూఢచిత్రంగా చెప్పబడుతున్నది
సేకరణ - ఏ.వి. రమణ రాజు

పేరు గొప్ప - విష్ణు దిబ్బ



ఎంతో సంపన్నుడని చెప్పుకునే విష్ణుమూర్తి ఐశ్వర్యము ఇంకోలా చెప్తే ఎలా ఉంటుంది. చెప్పిన వారు కాసుల పురుషోత్తమ కవి, పద్యం ఆంధ్రనాయక శతకం లోనిది.

నిందా రూప స్తుతి బయటకి నిందిస్తున్నట్లే ఉంటుంది. అంతరార్థం మట్టుకు పొగడడమే. దీనికి కాసుల పురుషోత్తమ కవి రచించిన ఆంధ్రనాయక శతకం గొప్ప ఉదాహరణ. మచ్చునకు ఒక్క పద్యం చూదాం:

ఆలు నిర్వాహకురాలు భూదేవియై
యఖిల భారకు డన్న నాఖ్యఁదెచ్చె
నిష్ట సంపన్నురాలిందిర భార్య యై
కామితార్థదుఁడన్న ఘనత తెచ్చె
కమల గర్భుఁడు సృష్టి కర్త తనూజుఁడై
బహు కుటుంబికుఁడన్న బలిమి తెచ్చె
కలుష విధ్వంసిని గంగ కుమార్తెయై
పతిత పావనుఁడన్న ప్రతిభ తెచ్చె
ఆంధ్రు బిడ్డలుఁ దెచ్చు ప్రఖ్యాతి కాని
మొదటి నుండియు నీవు దామోదరుఁడవె !
చిత్ర చిత్ర ప్రభావ ! దాక్షిణ్య భావ !
హత విమత జీవ ! శ్రీకాకుళాంధ్ర దేవ !!

శ్రీకాకుళ ఆంధ్ర మహా విష్ణువుకి అఖిల భారకుడు, కామితార్థదుడు, బహు కుటుంబీకుడు, పతిత పావనుడు అనే బిరుద నామాలు ఉన్నాయి. వాటికి వరుసగా సమస్త లోకాల భారాన్ని వహించే వాడు, కోరిన కోరికలను తీర్చే వాడు, పెద్ద కుటుంబం కల వాడు, అన్ని పాపాలు పోగొట్టే వాడు అని అర్థాలు. అయితే, విష్ణు దేవునికి ఈ బిరుద నామాలు అన్నీ అతని ఇరువురి భార్యలు, కుమారుడు, కుమార్తెల వలన వచ్చినవే కాని అతని గొప్ప ఏమీ లేదని, అతను తొలి నుంచి దరిద్ర దామోదరుడనీ కవి ఇందులో హేళన చేస్తున్నాడు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖ రూరల్
విశాఖపట్నం సోమవారం 19-2-2018

దేవతాచెట్టు అభివృద్ధి పనులు ప్రారంభం



మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగులలో దుర్గాదేవి ఆలయం ఎదురుగా వేపచెట్టు, రావిచెట్టు వెలసి ఉన్న దేవతాచెట్టుకు గిరిజన కార్పొరేషన్ కళాసీలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఆదివారం ఉదయం కళాసీలు నూతనంగా సిమెంట్ దిమ్మ నిర్మించడానికి పనులు చేపట్టారు. ఈ దేవతా చెట్టు కింద సిమెంట్ దిమ్మ నిర్మాణం పూర్తయితే మహిళలు చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేయడానికి, పూజలు చేయడానికి అవకాశం ఏర్పడుతుందని కళాసీలు తెలిపారు.

ప్రణాళికతో చదివితే విజయం తథ్యం

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ పి.బి.సాయి శ్రీనివాస్



మాట్లాడుతున్న సాయి శ్రీనివాస్

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
ప్రణాళికబద్ధంగా చదివితే లక్ష్యం ఛేదించవచ్చని మండల ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ పి.బి.సాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇక్కడి శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఆర్‌ఆర్‌బి (రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు)-ఏఎల్‌పీ, టెక్నీషియన్లు, గ్రూపు-డి పోస్టులకు జరుగు పోటీ పరీక్షలకు వరుణ్ స్టడీ సెంటర్ (విశాఖపట్నం) సహకారంతో ఆదివారం జరిగిన ఉచిత అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఉన్నత లక్ష్యంతో కష్టపడి చదివితే కల సాకారమవుతుందన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదని ఏకాగ్రతతో కృషి చేస్తే లక్ష్యాలను అందుకోవచ్చన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు పాత ప్రశ్నాపత్రాలను బాగా చదవాలని సూచించారు. యువత చెడు మార్గాల వైపు కాకుండా ఉన్నత స్థానాలను సాధించే దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు విశ్లేషణాత్మకంగా చదవాలన్నారు. ఆరోగ్యం పాడైతే ఎంత చదివినా పరీక్షల్లో సరిగా రాయలేరని, కాబట్టి ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఉద్యోగం రాకపోతే అపజయం చెందినట్టు కాదని, మరో రంగంలో విజయం సాధించవచ్చన్నారు. మనకు తెలిసిన విద్యను అందరికీ చెప్పడం ద్వారా మరింతమందికి మేలు చేకూరుతుందన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో చదువుకుని చాలా మంది యువతీయువకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందడం హర్షణీయమన్నారు. వరుణ్ స్టడీ సెంటర్ డైరక్టర్, జనరల్ అవేర్‌నెస్ లెజెండ్ పి.అప్పలనాయుడు మాట్లాడుతూ పాత ప్రశ్నపత్రాలను, ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సిలబస్‌ను చదవాలన్నారు. కరెంట్ అఫైర్స్‌పై దృష్టి పెట్టాలన్నారు. సమయ పాలన చాలా అవసరమన్నారు. జనరల్ నాలెడ్జ్ కోసం దినపత్రికలు చదవాలన్నారు. వరుణ్ స్టడీ సెంటర్ పి.అప్పలనాయుడు, మరో శిక్షకులు కె.రాజేష్‌లు ఈ సందర్భంగా రీజనింగ్, అర్థమెటిక్, జనరల్ అవేర్‌నెస్, కరెంట్ అఫైర్స్, జనరల్ సైన్స్, ట్రేడ్ సబ్జెక్టులు మొదలగు అంశాల గురించి ఆయన విద్యార్థులకు సోదాహరణంగా వివరించారు. అభ్యర్థులు సందేహాలను నివృత్తి చేశారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే పుస్తక పఠనం నిత్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు మళ్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ భవిష్యత్‌లో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం వెలువడు వివిధ నోటిఫికేషన్లపై అవగాహన కల్పించేందుకు మరిన్ని ఉచిత అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ మళ్ల బాపునాయుడు, కోశాధికారి కాండ్రేగుల రఘు, కన్వీనర్ టి.జి.ఆర్.ఎస్.పి.అప్పలస్వామినాయుడు, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ), మారిశెట్టి శివరామకృష్ణ, బొడ్డేడ జగ్గఅప్పారావు,బుద్ధ శంకరరావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సదస్సులో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కాలమిస్ట్ సత్యనారాయణను శ్రీ గౌరీ గ్రంథాలయం కార్యవర్గం తరుపున శిక్షకులు అప్పలనాయుడు, రాజేష్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం గత పోటీ పరీక్షల 'కొన్ని' ప్రశ్నాపత్రాలను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు.

మార్చి 18న ప్రపంచ గవర మహాసభలు

ప్రపంచ గవర మహాసభల అధ్యక్షుడు ఏవీ రమణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
మార్చి 18న విశాఖ వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో మినీ ప్రపంచ గవర మహాసభను నిర్వహించడం జరుగుతుందని ప్రపంచ గవర మహాసభల అధ్యక్షుడు ఏవీ రమణ తెలిపారు. ఆదివారం ఉదయం గవరపాలెం పార్కు సెంటర్‌లో గల మళ్ల జగన్నాథం కళ్యాణమండపంలో ఏర్పాటైన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గవర కులస్థుల్లో నిరుపేదలైన అమ్మాయిల వివాహం నిమిత్తం శతమానంభవతి అనే పేరుతో పావుతులం బంగారం, పట్టుచీర, వివాహ ఖర్చుల నిమిత్తం కొంత నగదును అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ 25 మంది పేద గవర కులస్థులకు ఆర్థికసాయాన్ని అందజేశామన్నారు. గవర కులస్థుల్లో పేద విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత విద్యనభ్యసించేందుకు ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తూ నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ కూడా ఇప్పించడం కూడా జరుగుతుందన్నారు. యువత



హాజరైన గవరసంఘం ప్రతినిధులు

పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు తోడ్పాటును కూడా అందించడం జరుగుతుందన్నారు. కంప్యూటర్ రంగంలో మన గవర కులస్థులు ఎవరైనా చదువుకుంటే బెంగళూరులో శిక్షణ ఇప్పించి అనంతరం నైపుణ్యాన్ని బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. ప్రపంచంలో దక్షిణాఫ్రికా తప్ప అన్ని దేశాల్లో ఉన్న గవర్లను కూడా కలవడం జరిగిందని తామంతా ఐక్యమత్యంగా ఉండి గవర జాతీయుల పురోభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ఉండాలని ఆయన సూచించారు. గవర జాతీయుల చార్టర్డ్ అకౌంటెంట్‌లో మొదటిసారి ఉత్తీర్ణత సాధించిన వారు 25వేల రూపాయలు నగదు ప్రోత్సాహంతో పాటు సత్కరించడం కూడా జరుగుతుందని ఆయన అన్నారు. మినీ ప్రపంచ గవర మహాసభల సందర్భంగా 80 సంవత్సరాలు దాటిన వృద్ధ దంపతులు, కళాకారులు, వివిధ వృత్తుల్లో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన వారు కూడా సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో 80 లక్షల మంది గవర కులస్థులు ఉన్నట్లుగా గుర్తించామన్నారు. తమిళనాడుకు చెందిన కామాక్షినాయుడు (గవర నాయుడు) తమిళనాడు నాయుడు అనే పార్టీని కూడా గత ఏడాది డిసెంబర్‌లో స్థాపించారన్నారు. కర్నాటక రాష్ట్రం శివమొగ్గ దగ్గర 50 కుటుంబాలు స్థిరపడి ఉన్నారన్నారు. మార్చి 18న జరగనున్న మహాసభలకు దేశంలో గల అన్ని రాష్ట్రాల్లో ఉన్న గవర కులస్థులతో పాటు ప్రపంచంలో ఉన్న ప్రతినిధులు కూడా హాజరవుతున్నారని ఆయన తెలిపారు. గవర కార్డులు ఇప్పటి వరకు 30వేలు జారీ చేశామని ఈ సంఖ్యను లక్ష వరకు పెంచాలని లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఈ కార్డు మీద వసూలు చేసే ఆదాయాన్ని కార్పస్ ఫండ్‌గా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనకాపల్లిలో వార్డుకు 10 మంది



మాట్లాడుతున్న ప్రపంచ గవర ప్రతినిధులు అధ్యక్షుడు, చార్టర్డ్ అకౌంటెంట్ ఏవీ రమణ

చొప్పున కో-ఆర్డినేటరుగా నియమించడం జరుగుతుందని అదే విధంగా గ్రామాల్లో కూడా పది మంది కో-ఆర్డినేటర్లను నియమించి గవర కులస్థులందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చే కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కమిటీలు జిల్లా, రాష్ట్రస్థాయిల్లో కూడా కో-ఆర్డినేటర్లు నియమించడం జరుగుతుందని ఏవీ రమణ తెలిపారు. ఈ సమావేశంలో పశ్చిమగోదావరిజిల్లా శ్రీరంగపట్నంనకు చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రికి చెందిన మార్కెట్‌కమిటీ చైర్మన్ కాళ్ల సత్యనారాయణ, అనకాపల్లి పట్టణ గవరసంఘం అధ్యక్షుడు పెంటకోట సుబ్రహ్మణ్యం, ఆడారి నాగేశ్వరరావు (తూర్పుగోదావరిజిల్లా), గౌరీ సేవాసంఘం అధ్యక్షుడు కర్రి సన్యాసినాయుడు, గవరసంక్షేమ సంఘం మహిళా ప్రతినిధి కొణతాల రత్నకుమారి, బొడ్డేడ మోహన్ (ఏలూరు), సూరిశెట్టి రమణ అప్పారావు, పీఆర్ఎస్ నాయుడు, కెవిఎం నాయుడు, మారిశెట్టి సూర్యనారాయణ, భోగలింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ మళ్ల సత్యనారాయణ, దాడి రంగారావు, వేగి శ్రీనివాసరావు, మద్దాల రమణ, బొడ్డేడ సత్యనారాయణ, సూరిశెట్టి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో చోరీ

పది తులాల బంగారు, లక్ష రూపాయలు నగదు అపహరణ



చోడవరం, న్యూస్‌లీడర్: పట్టణంలోని వ్యాపారి వీధి (పోస్టాఫీసు వీధి)లో తాటికొండ నాగరత్నం ఇంట్లో పది తులాల బంగారం, లక్ష రూపాయలు నగదు అపహరణకు గురయ్యాయి. శనివారం రాత్రి నాగరత్నం ఇంటికి తాళంవేసి పట్టణంలో వేరే పనిమీద బయటకు వెళ్లగా ఇంటి వెనక నుంచి దొంగలు ప్రవేశించి సిమెంట్ రేకును పగులగొట్టి ఇంట్లో ప్రవేశించారు. గదిలో ఉన్న బీరువా తలుపులను పెకలించి అందులో ఉన్న పది తులాల బంగారు అభరణాలు, లక్ష రూపాయల నగదు ఎత్తుకెళ్లారు. నాగరత్నం సోదరుడు వెంకటరావు, ఇంటికి వచ్చి తలుపులు తీయగా లైటు వేసి ఉండడంతో బీరువాలో బట్టలు చిందరవందరగా పడి ఉండడంతో కేకలు వేశారు. చుట్టు ప్రక్కలవారు గమనించి దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ ఎం.శ్రీనివాసరావు, ఎస్‌ఐ కె.మల్లేశ్వరరావు సిబ్బందితో వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీంకు సమాచారం అందించడంతో క్లూస్ టీం బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చోరీకి గురైన నగదు విలువ సుమారు రూ.4.50 లక్షలు ఉంటుందని తెలిపారు.

మర్రిపాలెం కస్తూర్బాలో వసతి సమస్య

నాతవరం, న్యూస్‌లీడర్: నాతవరం మండలం మర్రిపాలెం కస్తూర్బా పాఠశాలలో వసతి సమస్య రాజ్యమేలుతుంది. 200 మంది విద్యార్థులకు తగ్గట్టుగా వసతి లేదు. తరగతి గదినే పడక గదిగా ఉపయోగించుకుంటున్నారు. ఈ సమస్యను 2015లో విద్యార్థినులు మంత్రి అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లారు. అదనపు భవనాలతో పాటు, ప్రహారీ నిర్మించాలని కోరారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ఐదు గదుల మాత్రమే ఉన్నాయి. వీటినే తరగతుల నిర్వహణ, పడకకు వినియోగిస్తున్నారు. రెండు డార్మిటరీ గదులు ఉన్నప్పటికీ వాటిలో విద్యార్థినులు ట్రంక్ పెట్టెలు, బ్యాగులు పెట్టుకునేందుకు చాలడం లేదు. కొందరు విద్యార్థినులు మరుగుదొడ్లు, స్నానపు గదుల్లో సామాన్లు భద్రపరచుకుంటున్నారు. విద్యార్థినుల సంఖ్యకు తగ్గట్టుగా మరుగుదొడ్లు లేకపోవడంతో కాలకృత్యాలు తీర్చుకునేందుకు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ప్రహారీ లేకపోవడంతో రక్షణ కరువైంది. ఇక్కడి ప్రత్యేకాధికారి మెటర్నటీ సెలవుపై వెళ్లడంతో కొంత కాలంగా గొలుగొండ ప్రత్యేకాధికారి భవానీ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు.

19న ఈబీసీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

గొలుగొండ, న్యూస్‌లీడర్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఈబిసి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపిడిఒ సువర్ణ రాజు తెలిపారు. వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న వారంతా మధ్యాహ్నం 2 గంటలకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

సోషల్ మీడియా వర్క్‌షాపుకు నర్సీపట్నం టీమ్

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
విశాఖపట్నం ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం జరిగే తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా వర్క్ షాపుకు నర్సీపట్నం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి) ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో విశాఖపట్నం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మీద అభిమానం, పార్టీ కోసం పని చేయాలనే తపన ఉండి, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లటానికి ఈ సోషల్ మీడియా ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సోషల్ మీడియాలో అక్టివ్‌గా ఉండి పార్టీ కోసం పని చేయాలనే ఉత్సాహం ఉన్న వారు వర్క్ షాపులో పాల్గంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా టీమ్ రామ్‌కుమార్, శంకర్, అధిక సంఖ్యలో విశాఖకు తరలివెళ్లారు.

26న కుసర్లపూడిలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు

రోలుగుంట, న్యూస్‌లీడర్: కుసర్లపూడి గ్రామంలో ఈ నెల 26 నుంచి వచ్చే ఈ నెల 2 వరకూ గ్రామంలో శ్రీదేవీ పెద్దింటమ్మ తల్లి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవంలో భాగంగా ఆఖరి రోజైన వచ్చే నెల 2న గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండి సింహాద్రి తెలిపారు. ఈ పోటీల్లో పాల్గనదలచిన నంబర్లలో 9866133022, 9949764863 నంబర్లలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.

యోగా శిక్షణ తరగతులు ప్రారంభం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం వాసవీ కళ్యాణ మండపంలో ఆదివారం నుంచి ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు సత్యసాయి ధ్యాన మండలి మండల అధ్యక్షులు వెలగా కన్నయ్యశెట్టి తెలిపారు.

ఆలయ అభివృద్ధికి నగదు విరాళం



చీడికాడ, న్యూస్‌లీడర్: మండలంలోని తంగెడుబిల్లి గ్రామంలో శ్రీఅభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జీఎస్ఎన్ ట్రస్టు చైర్మన్ గవిరెడ్డి సన్యాసినాయుడు ఆలయ అభివృద్ధికి తన ట్రస్టు ద్వారా పదివేల రూపాయల నగదు విరాళంగా అందించారు. అనంతరం అయన మాట్లాడుతూ తీర్థాలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని, తీర్థాలు జరుపుకోవడం వల్ల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ కలవవచ్చునని, ప్రతీ మనిషి సంపాదించిన దాంట్లో ఎంతోకొంత ప్రజాసేవకు ఇవ్వాలని, అదే విధంగా తన ట్రస్టుద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు లెక్కల పైడియ్యనాయుడు, గేదెల జగన్నాథం, తుమ్మపాల మత్స్యరాజు, సభ్యులు పాల్గొన్నారు.

కోడుగంటి గోవిందరావు చిరస్మరణీయుడు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
నీతి, నిజాయితీలతో విలువలతో కూడిన రాజకీయాలు నడిపిన మహోన్నతి వ్యక్తి కమ్యూనిస్టు యోధుడు, మాజీ శాసన సభ్యుడు కోడుగంటి గోవిందరావు చిరస్మరణీయుడని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం నాలుగు రోడ్ల జంక్షన్‌లో గోవిందరావు నాలుగవ వర్థంతి సందర్భంగా గోవిందరావు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజ లిఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం, రైతులకు సాగునీరు, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నడిపిన ఘనత గోవిందరావు సొంతమన్నారు. విద్యార్థి దశలోనే స్వాతంత్ర్యం కోసం పోరాడి జైలు శిక్షను అనుభవించారన్నారు. తన పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలను గుర్తించిన ప్రజలు అనకాపల్లి శాసన సభ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. గోవింద రావు విశాఖ ఉక్కు ఆంధ్రు హక్కు అని ఉద్యమం చేసి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు వస్తేనే వెనుకబడిన ఉత్తరాంధ్రాతో పాటు ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి చెందుతుందని నమ్మి తన తుది శ్వాస విడిచే వరకు పోరాటం చేశా రన్నారు. సీపీఐ నాయకుడు వైఎస్ భద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి, మునగపాక సీపీఐ మండల కార్యదర్శులు ఆడారి అప్పారావు, మళ్ల మధవరావు, మాజీ కౌన్సిలర్ తాకాశి వెంకటేశ్వరరావు, కోరిబిల్లి శంకరరావు, శ్రీరామదాసు అబ్బులు, కొండూరు వీరాచారి, కర్రి సూర్యనారాయణ, నాయుడు మల్లిఖార్జునరావు, జె.సముద్రాలు, కోన లక్ష్మణ, నిమ్మకాయల నర్సింహమూర్తి, బీజేపీ నాయకులు గంగుపాం నాగేశ్వరరావు, కర్రి రామకృష్ణ, ప్రభాకర్, తదితరులు పాల్గొని గోవిందరావుకు నివాళులర్పించారు. కార్యక్రమంలో చెల్లూరి నాగరాజు, విత్తనాల పోతురాజు, రాజు, చిన్ని అంబకేశ్వరరావు, కె.రవీంద్ర, గోవింద, పెంటకోట సత్యనారాయణ, పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న పలువురు నాయకులు

అగ్రిగోల్డ్ బకాయిలు చెల్లించాలి



అనకాపల్లి, న్యూస్‌లీడర్:
అగ్రిగోల్డ్ సంస్థ వినియోగదార్లకు బకాయిపడిన సొమ్ము తక్షణమే చెల్లించేందుకు వీలుగా ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో నాలుగువేల కోట్ల రూపాయలు కేటాయించాలన్న డిమాండ్‌తో అనకాపల్లిలో బాధితుల సంఘం నాయకత్వంలో ఆదివారం బైకు ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీని సంఘం గౌరవ అధ్యక్షులు వైఎస్ భద్రం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ వినియోగదార్లుకు చెల్లించాల్సిన బకాయిలు కన్నా సంస్థ ఆస్తులే ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వం ఆ ఆస్తులను స్వాధీనపర్చుకొని రానున్న బడ్జెట్‌లో నాలుగువేల కోట్ల రూపాయలు రుణంగా నైనా మంజూరు చేసి ఆదుకోవాలని, ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాలకు ప్రభుత్వం ఇస్తామన్న ఎక్స్‌గ్రేషియా ఐదు లక్షలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 19, 20, 21 తేదీలలో అనకాపల్లి నెహ్రూచౌక్ వద్ద జరిగే రిలే నిరాహార దీక్షలలో అగ్రిగోల్డ్ బాధితులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కరణం మాణిక్యాలరావు, మొల్లేటి గోపాల రమణ, శేషు, మురళీ, రామ అప్పారావు, సోమేష్, దేముడు, జోగారావు, శేషగిరిరావు, చిన్ని అప్పారావు, శివాజీ, దుర్గారావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ, రైతు సంఘం కార్యదర్శి కోరిబిల్లి శంకరరావు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

రోలుగుంట, న్యూస్‌లీడర్:
రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, రానున్న రోజుల్లో రైతులే సరైన బుద్ధి చెబుతారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం రాష్ట్ర విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి అన్నారు. మండలంలో జానకిరాంపురం ఆవరణలో ఉన్న పామాయిల్ తోటలో వైసిపి బూత్ కమిటీపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో నాగిరెడ్డి మాట్లాడుతూ రైతులకు వారు పండించిన పంటలు గిట్టుబాటు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని ఆయనన్నారు. చోడవరం వైసిపి కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వస్తే గ్రామ సచివాలయం పేరుతో నిరుద్యోగ యువకులకు పదవులు కట్టబెట్టే పథకాన్ని అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కళ్యాణి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు రుద్రి, మండల నాయకులు మాజీ ఎంపిపి శెట్టి సత్యనారాయణ, సర్పంచ్ గొర్లె చెల్లమ్మనాయుడు, శ్రీనివాసరావు, మద్దు అప్పలనాయుడు, భాస్కరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగిరెడ్డి

ఘనంగా అయ్యన్న విద్యాసంస్థల వార్షికోత్సవం

కె.కోటపాడు, న్యూస్‌లీడర్: మండల కేంద్రం కె.కోటపాడు లో అయ్యన్న విద్యాసంస్థల వార్షికోత్సవం శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చోడవరం సిఐ ఎమ్.శ్రీనివాసరావు ముఖ్య అతిదిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేటు స్థాయిలో పిల్లలకు క్వాలిటీతో కూడిన డిజిటల్ తరగతులో విద్యనందిస్తున్న కళాశాల కరస్పాడెంట్ ప్రొఫెసర్ ఎస్.కే.ఖా సీమ్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని సిఐ అభినందించారు. ఎంతో శ్రమతో లాభాపేక్ష లేకుండా క్రమశిక్షనతో అందిస్తున్న పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులు తల్లితండ్రులు ఎంతో ఋణపడి వుంటారని ఆయన అన్నారు. అనంతరం ఎల్.కె.జీ నుండి యుకెజీ కీ వెళ్తున్న విద్యార్థులకు వారికి మెరిట్ పట్టాలు సిఐ చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది. ఎమ్ఇఓ మదుమూర్తి, కె.కోటపాడు ఎస్.ఐ ఎమ్.వి.రమణ, అయ్యన్న విద్యాసంస్థల పౌండర్ ఎస్.కె. అయ్యన్న సాహెబ్ తో పాటు విద్యార్థుల తల్లి,తండ్రులు పాల్గొన్నారు.

మోదకొండమ్మ అమ్మవారికి రూ.6 లక్షల విరాళం

మాడుగుల, న్యూస్‌లీడర్:
ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ అమ్మవారికి చోడవరానికి చెందిన నీలకంఠరావు, మోదకొండలరావు, మధుమతి, మోద కావ్య కుటుంబీకులు ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, కమిటీ సభ్యులు దంగేటి సూర్యారావు, శ్రీనాథు శ్రీనివాసరావు, భీమరశెట్టి పైడియ్యనాయుడు, బొడ్డేటి ఆదినారాయణ, పుట్టా నానాజీ, చల్లా రామస్వామికి ఆరు లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు. విశాఖపట్నం ఎండాడకు చెందిన చెట్టుపల్లి రాజేశ్వరరావు అమ్మవారికి పదివేలు విరాళంగా అందించారు. నీలకంఠరావు, మోదకొండలరావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి పట్టుచీర, పూలదండలు అమ్మవారికి అలంకరణ చేశారు. ఆరు లక్షల రూపాయల నిధులతో పాండవుల చెరువులో పార్వతీ పరమేశ్వరుల విగ్రహాల ఏర్పాటు చేస్తామని కమిటీ ఛైర్మన్ తెలిపారు. విరాళదాతలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువ కప్పి అమ్మవారి జ్ఞాపికను, ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు క్యాషియర్ దేవరపల్లి శ్రీనివాసరావు, చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, మాధు రాజబాబు, పూరెళ్ల సత్యనారాయణ, కాట్రాపల్లి మహేష్, సత్తిబాబు, వెంకటరావుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు గెంజి అప్పారావు, లోపెంట రామకృష్ణ, చింతాడ శివ, రాకేటి నూకరాజు, ఎస్.మరిడియ్య పాల్గొన్నారు.



విరాళదాతలకు అమ్మవారి జ్ఞాపికను అందిస్తున్న పాలకవర్గం

మైసమ్మ ఆలయానికి సీసీ రోడ్ల నిర్మాణం



సీసీ రోడ్డు వేస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల - కేజేపురం వెళ్లే దబ్బగుంట రహదారిలో రైతుల ఆరాధ్య దేవత మైసమ్మతల్లి ఆలయానికి వెళ్లే దారికి సర్పంచ్ పెంటకోట అప్పారావు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. కేజేపురానికి చెందిన రైతులందరూ ఈ దారిలోనే నడుస్తుంటారు. మట్టితోను, రాళ్లతోను ఉన్న ఈ రహదారిని సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయడంపై ఆ ప్రాంత రైతులు ఆడారి బాబ్జి, పిల్లా జగ్గారావు, పెంటకోట రామ జగ్గారావు, బుద్ధ రమణ, రాపేటి మురళీ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బాలికలకు కబడ్డీ పోటీలు


మునగపాక, న్యూస్‌లీడర్:
మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ పెతకంశెట్టి అప్పలనర్సింహం జయంతి సందర్భంగా అయన అభిమానుల ఆధ్వర్యంలో బాలికలకు ఆదివారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. నాగులాపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలను గ్రామ సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు ప్రారంభించారు. ఈ పోటీలలో సుమారు పది జట్లు పాల్గొంటున్నాయి. గెలుపొందిన జట్లకు సోమవారం నిర్వహించే అప్పలనర్సింహం జయంతి ఉత్సవాలల్లో బహుమతులు అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా సోమవారం పంచాయతీ కార్యాలయం వద్ద అప్పలనర్సింహం జయంతి సందర్భంగా సుమారు ఐదు వందల మంది పేదలకు చీరలు,దుప్పట్లు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, నాగులాపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు మళ్ల ఉమామహేశ్వరరావు, స్కూలు కమిటీ ఛైర్మన్ ఎస్.సీతారామ్, ఎంపీటీసీ మళ్ల నాగ సన్యాసిరావు, అప్పలనర్సింహం అభిమానులు పెతకంశెట్టి తాతునాయుడు, దొడ్డి శివ, పాఠశాల హెచ్‌ఎం డి.కోటేశ్వరరావు, పీఈటీ కిరణ్ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ వెంకట భాస్కరరావు

పదవ తరగతి విద్యార్థులకు నమూనా పరీక్ష

మునగపాక, న్యూస్‌లీడర్: మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పందించే హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు వచ్చే నెల పరీక్షలను దృష్టికి పెట్టుకొని నమూనా పరీక్ష నిర్వహించారు. పరీక్షలు ఎలా రాయాలి, ఎలా చదవాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ పరీక్షలో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు ఐదు వందల మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏవీఎన్ మూర్తి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



నమూనా పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు